పరమసంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్‌చంద్ జీ మహారాజ్

# సత్సంగ సుధ


(పదవ భాగం)

# సురత్ శబ్ద యోగం


అనువాదం
జ్యోతిరాణి

ప్రోత్సాహకులు
దయాల్ ఆనందరావు మహారాజ్
దయాల్ శివమంగళ్‌సింగ్ మహారాజ్

ప్రకాశకులు
శివసాహిత్య ప్రకాశన మండలి
ప్లాట్ నెం.7, ఏ.ఓ.సి.గేట్
వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్.




దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్‌జీ మహారాజ్



పరమ సంత్ పరమదయాల్

పండిత్ ఫకీర్‌చంద్ జీ మహారాజ్



దయాల్ స్వరూప్ ఆనందరావు మహారాజ్



దయాల్ శివమంగళ్ సింహ మహారాజ్

# PREFACE

Smt. Jyothi Raniji has translated the book "Surath Shabd Yog" in "Satsanga Sudha" Satsangs and Pravachan's of Huzur Param Dayal Pandit Faqirchandji Maharaj in to Telugu in a very befitting manner. The book has a immence value for the Satsangis and it is very useful for them in their daily lives. She has ably maintained the tener flavour of the original works.

May Huzur Maharaj Ji bless Smt. Jyothi Rani and her family members.

with love

2-1-2004 - **SHIV**
Nizamabad

# పీఠిక

హుజూర్ పరమదయాల్ పండిత్ ఫకీర్ చంద్‌జీ మహారాజ్ సత్సంగ ప్రవచనాల సంకలన గ్రంథం "సురత్ శబ్ద యోగం" ను సత్సంగ సుధ 10వ భాగంలో శ్రీమతి జ్యోతిరాణి తెలుగులోకి యోగ్యమైన రీతిలో అనువదించారు. ఈ పుస్తకం సత్సంగీయులకు అత్యంత విలువైనది. దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగకరమైనది. మూలంలోని సారాంశాన్ని ఆమె సమర్థవంతంగా అందించటం జరిగింది.

హుజూర్ మహారాజ్ గారు ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు ఆశీస్సులందించు గాక!

ప్రేమతో

2-1-2004 **శివ్**

నిజామాబాద్

# మీతో ఒక మాట

"సత్సంగ సుధ" పదవభాగము మీ చేతికి అందిస్తున్నందులకు నేను చాలా సంతోషిస్తున్నాను. "సత్సంగసుధ" పేరుతో ప్రచురితమయ్యే సంపుటములన్నియు వివిధ సందర్భాలలో వివిధ స్థలాలలో హుజూర్ పరమ దయాళుడగు ఫకీర్ చంద్‌మహారాజ్ గారి అపూర్వ సందేశాల సత్సంగములు మాత్రమే.

గురుమతము లేక రాధాస్వామి మత మనగానేమి? సత్యజ్ఞాన స్వరూప మేమిటి? ఏ విధముగా ఆ సత్య స్వరూపుడైన పరమాత్మను సులభముగా చేరుకోగలమనే మార్గమును బోధించు మతమే రాధాస్వామి మతము.

ఈ రాధాస్వామి మతము ఏ మతానికి విరోధి కాదు. ఇది వాస్తవ "ధర్మాన్ని" సులభ శైలిలో అందరూ ఆచరించగల రీతిలో బోధింపబడిన మార్గము. ఈ పదవ భాగము చాలా ముఖ్యమైన సంపుటి. ఇందులో సురత్ శబ్దము అనగానేమి? ఇందులో శ్రేణులెన్ని? వివిధ శ్రేణులలో కలిగే అనుభవాల్ని విశదీకరించి చెప్పడమైనది. ప్రతి సత్సంగీ సహోదరుడు దీనిని పఠించి ఆచరించినచో తప్పక ఇహపర సుఖాలను అనుభవించి తరించగలడు - సందేహము లేదు. దృఢసంకల్పము, తగిన శ్రమ ఓర్పు, సరైన నిరీక్షణ ఉంటే తప్పక ఒక సిద్ధపురుషుడై ఆవాగవనము నుండి తప్పించుకోగలడు - సందేహము లేదు. ఈ అమూల్యకృతిని మీకు తెలుగు భాషలో చాలా సులువైన శైలిలో అందించుచున్న చి॥ సౌ॥ జ్యోతిరాణి గారికి నా యొక్క హృదయ పూర్వక ఆశీర్వాదములు అందించుచు, ఆమెకు ఆ దాతాదయాళుడు సంపూర్ణ ఆయురారోగ్యాన్నీ, సుఖ శాంతులను అందించుగాకా అని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
**యం. ఈశ్వరయ్య**
ఆచార్యులు
రాధాస్వామి సత్సంగ ఆశ్రమము
వెస్ట్ మారేడ్‌పల్లి, ఎ.ఓ.సి. గేటు, సికింద్రాబాద్

గురువారము 1-1-2004

# నా చర్మముతో చెప్పులు కుట్టి.....

"మై నహీం రామకృష్ణ కా సేవక్, ఈశ బ్రహ్మ నహీం జానూం ।
మై ఫకీర్ కా నామ దివానా, సబ సే బఢకర్ మానూం ॥

"నేను రామకృష్ణులకు సేవకుణ్ణి కాను. ఈశబ్రహ్మల నెరుగను. ఫకీర్ నామమంటే నాకు పిచ్చి ఇష్టం. అదే అన్నిటికంటే ఎక్కువ అని నమ్ముతాను" అని సాక్షాత్తూ తన గురువు, పంచశతాధిక గ్రంథకర్త, సంత్ శిరోమణి, మహర్షి దాతాదయాల్ శివవ్రత్‌లాల్ వర్మన్ మహారాజ్ చేత కొనియాడబడ్డాడు పరమసంత్ పరమదయాల్ పండిత్ ఫకీర్ చంద్ మహారాజ్. "ఫకీర్! తాలిమ్ బదల్ దేనా" అంటూ "బోధనాపద్ధతిని మార్చు"మని ఆదేశించిన గురువు ఆజ్ఞను పాటించడానికి తన 95 ఏళ్ల వయసులో సైతం పంజాబ్ నుండి రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, అమెరికాలలోని వివిధ ప్రాంతాలకు పర్యటించి విస్తృతంగా సత్సంగ ప్రవచనాలిచ్చారు పరమదయాల్‌జీ మహారాజ్. ఆయనను దర్శించుకున్న వారు ధన్యులు. ఆయన సత్సంగం విన్న వారు ధన్యులు. ఆయన పాదాలకు మోకరిల్లినవారు ధన్యులు. ఆయన ఆశీర్వాదం పొందినవారు ధన్యులు. ఆయన నడిచిన నేల ధన్యం. ఆయనను స్పృశించిన గాలి ధన్యం. ఏమాత్రం కల్తీలేని పుటం వేసిన శుద్ధబంగారం ఆయన. ఆయన నోట వెలువడిన మాట నెరవేరి తీరుతుంది. సత్యాన్నే పలుకుతారాయన. ఏది జరగబోతున్నదో అదే ఆయన నోటి వెంట వెలువడేది. ఆయన నోటి నుంచి వచ్చిన మాటకు తిరుగే లేదు. గ్రహస్థితులు సైతం మారి ఆయన మాటను నిలపాల్సిందే. ఇందుకు రెండు ఉదాహరణలు చెబుతాను. మహారాజ్ గారి ఓ కూతురుకు సంతానం కలగలేదు. ఆమె ఒక రోజు తండ్రితో తన కష్టం చెప్పుకుంటూ, "నాన్న గారూ! నాకు పిల్లలు పుట్టలేదనే సాకుతో అత్తగారు కొడతుంది. తోడికోడలు కొడుతుంది" అని వాపోయింది. "బిడ్డా! నీవు ఫకీర్ కూతురివి. వాళ్ళను వాగుకోనీ. లెక్కచెయ్యకు. ఎలా జరగాలని ఉంటే అలా జరుగుతుంది" అన్నారు. కూతురు వెళ్ళిపోయింది. కొద్దిసేపటికి అల్లుడు దేశ్‌రాజ్ వచ్చాడు. "మామగారూ! సంతానం లేదు!!" అన్నాడు. "నీకు చాలామంది పిల్లలు పుడతారు" అన్నారు మహారాజ్. అల్లుడు వెళ్లిపోయాడు. తరువాత మహారాజ్‌కు ఆలోచన వచ్చింది. "ఫకీర్! కూతురుకేం చెప్పావ్! అల్లుడికేం జవాబిచ్చావ్"

అని తనను తాను నిలదీసుకున్నారు. కొన్నాళ్ళ తరువాత కూతురు మృతిచెందగా అల్లుడు మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. అతనికి సంతానం కలిగింది. జరగబోయేదే ఆయన నోటివెంట వెలువడింది. దీనికి కారణం మనసా, వాచా, కాయా, కర్మణా ఆయన నూటికి నూరుపాళ్ళు సత్య సంధుడు కావటమే!

మరో ఉదాహరణ: మహారాజ్ గారు బ్రసేబగ్దాద్‌లో ఉన్నప్పుడు ప్రతిరోజూ ఆయనకూ, ఆయన స్నేహితుడు పురుషోత్తమదాస్‌కూ, వారి మరో మిత్రునికీ నిద్రకు ఉపక్రమించడానికి ముందు పాలుకాచి అందించేది మహారాజ్‌గారి తమ్ముడు శ్రీ సురేంద్రనాథ్ గారి ధర్మపత్ని లాజవంతి. ఒకరోజు వంటింట్లో ఆమెకు పనివత్తిడి వలన పాలు తేవటం కొంచెం ఆలస్యమైంది. ఆమె పాలు తెచ్చేసరికి వీళ్ళు ముగ్గురూ నిద్రలోకి జారుకున్నారు. వీళ్ళు ఏ క్షణాన నిద్రలేచినా పాలు అందించాలనే అభిప్రాయంతో ఆమె అలాగే నిల్చుంది. అర్ధరాత్రి దాటాక పురుషోత్తమదాసుకు మెలుకువొచ్చి కళ్ళు తెరిచాడు. చీకటిలో ఎవరో నిల్చుని కనిపించటంతో 'దొంగ' 'దొంగ' అని అరవసాగాడు. దాంతో మహారాజ్, మరోమిత్రుడు లేచారు. "ఇక్కడ నిల్చున్నది దొంగ కాదు నేనే" అన్నట్లుగా సురేంద్రనాథ్ గారి శ్రీమతి లాజవంతి చిన్నగా దగ్గింది. ఎందుకంటే బావగారి ఎదుట మాట్లాడకూడదనేది ఆ కాలంలో, ఆ కుటుంబంలో నియమం. పరమదయాల్‌జీ మహారాజ్ ఆమెకు బావగారు కనుక మహారాజ్ ఎదుట మాట్లాడదు గనుక అక్కడ నిల్చున్నది తనేననే సూచనగా దగ్గిందామె. ఆమె అచంచల భక్తికి, కర్తవ్య పరాయణతకు మర్యాదకు మహారాజ్ చలించిపోయి, "బిడ్డా! నీకు చాలామంది పిల్లలు పుడతారు" అని దీవించారు. ఆ దీవెన ఫలించి ఆమెకు ఆరుగురు పిల్లలు జన్మించారు. నిజానికి రాయ్ సురేంద్రనాథ్ మహారాజ్ జాతకచక్రం ప్రకారం సంతానయోగం లేదు. కానీ ఒక సత్యావతారుడైన, సత్య సంధుడైన, గురుపరాయణుడైన మహారాజ్ నోటి వెంట వచ్చిన వాక్కు అబద్ధం కావడానికి వీల్లేదు. అది సత్యం కావాలి. అవుతుంది. అయింది. ఆయనది ఆచరణ జీవితం, మందిరంలో కూరగాయలు పండితే అవి మహారాజ్ ఇంటికి ఎవరైనా తీసుకువెళ్ళి ఇచ్చివేస్తే వాటి వెల మందిరం హుండీలో వేసేవారు. మందిరంలో పనిచేసే డాక్టర్ వైద్యం చేసి ఫీజు తీసుకోకుంటే ఆ డబ్బు హుండీలో వేసేవారు. స్వంత కొడుకు ఇంటికి వెళ్ళి భోంచేసినా వచ్చేటప్పుడు కొడుకు పిల్లలకు పది పది రూపాయలు ఇచ్చి వచ్చేవారు. ఉచితంగా ఎక్కడా భోంచేసేవారు కాదు. ప్రేమతో ఒక సత్సంగి టోపీ ఇస్తే దానికి బదులుగా

తన టోపీ తీసిచ్చేవారు. ఎవరికీ ఋణపడకూడదనేది మహారాజ్ సిద్ధాంతం. ఎవరి దగ్గరైనా అప్పు తీసుకుని తిరిగి ఇవ్వకుంటే ఆ ఋణం నుండి నిన్ను ఏ దేవుడూ సంత్ మహాత్ముడూ రక్షించలేడని చెప్పేవారు.

పరమదయాల్ మహారాజ్‌జీ అనేక సంవత్సరాలపాటు ప్రతియేడూ దక్షిణాదికి ప్రతి వసంత పంచమికీ వచ్చారు. తమ సత్సంగ ప్రవచనాలలో ఇక్కడి నిబల అబల, అజ్ఞాన జీవులను తరింపచేశారు. గురుదేశానికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేశారు. ఎందుకంటే ఆయన గురువు ఆయన్ని "తూతో ఆయా నర దేహీ మే ధర్ ఫకీర్ కీ బేశా । దుఃఖీ జీవకో అంగ్ లగాకర్ లేజా గురుకే దేశా" అని ఆదేశించారు. ఆ గురువు ఆజ్ఞను అక్షర్శాలా పాటించారాయన. అలాంటి శిష్యులు లోకంలో ఎక్కడా ఉండరు. ఆయన సత్సంగాలను విన్న వారికి కొందరికి అర్థమైనా మరికొందరికి అప్పట్లో అర్థమయ్యేదికాదు. ఆయన చెప్పే సత్సంగ ప్రబోధాలు తెలుగులో ఎవరైనా చెబితే బాగుంటుందని భావించిన వారూ ఉన్నారు. అలాంటి వారి కోసమే పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్ సత్సంగాలను తెనిగించటం జరుగుతున్నది. పరమదయాల్ ఫకీర్‌చంద్‌జీ మహారాజ్ సత్సంగాలను "సత్సంగసుధ" శీర్షికతో పుస్తకాలుగా ముద్రించుకోవటం వలన చాలామందికి ఉపయోగపడుతూ ఉంది. అలా 'సత్సంగసుధ' ఒకటవ భాగం నుండి తొమ్మిదిభాగాలు ముద్రించుకున్నాము. ఇది పదవభాగం. ఏ ఏ భాగంలో ఏ ఏ సత్సంగాలున్నాయో ఆ వివరాలు విశదీకరించాను. ఈ పదవభాగం సురత్ శబ్దయోగం అనువాదం. పరమదయాల్ మహరాజ్ గారి "బారహమాసా వ్యాఖ్యా" ఒక భాగం అనువదించటం జరిగింది. అది ప్రచురణకు సిద్ధంగా ఉంది. భగవదేచ్ఛ ఉంటే దానిని పదకొండవ భాగంగా సమర్పిస్తాను.

"జోఫకీర్ మోహె దర్శన్ దేవే అప్నా భాగ్ సరాహు
అప్‌నీ తన్ కీ చామ్ కీ జూతీ పగ్ ఫకీర్ పహనావూ"

ఈ మాటలు సాక్షాత్తూ దాతాదయల్ మహారాజ్ అన్నారు.నేను ఇదే మాట అంటాను. పదేపదే అంటాను –

పరమదయాల్ ఫకీర్‌చంద్ మహారాజ్ ప్రతి బసంత పంచమికి హన్మకొండకు వచ్చేవారు. అలా వారు వచ్చినప్పుడు ఐదు నెలల పసిపాపగా ఉన్న నన్ను ఎత్తుకోమని మా అమ్మ ఆయన కరకమలాలకు అందించిందట. ఎవరో వచ్చి ఆయనతో కాస్సేపు మాట్లాడుతుంటే మరో ఐదారు నిమిషాలు

ఎక్కువగా వారి ఒడిలో పడుకునే అదృష్టం నాకు కలిగింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం హన్మకొండలో, సికింద్రాబాద్‌లో ఆయన దర్శనభాగ్యం లభించింది. సత్సంగ సుధలను గ్రోలే అదృష్టం దక్కింది. పుట్టినప్పటి నుండీ అలా ఆయన నాకు ఇష్టదైవం, ఆరాధ్యదైవం అయ్యారు. ఆ ఆరాధ్యదైవం ఇచ్చిన సత్సంగ ప్రవచనాలను అక్షరరూపంలో అందించగల అపురూపమైన సేవ, అవకాశం ప్రసాదించిన సద్గురువు ఋణం తీర్చలేనిది.

ఏ ఫకీర్ నాకు దర్శన మిచ్చునో అదే భాగ్యమని భావిస్తా !<br>
నా చర్మముతో చెప్పులు కుట్టి ఫకీర్ కాలికి తొడిగిస్తా ! !<br>
నా ప్రాణవాయువుతో ఆయన కోసం వీవనలే వీస్తా !<br>
ఈ జీవితమొక తివాచీ చేసి పాదాల అడుగున పరిచేస్తా ! !

26-1-2004<br>
హైదరాబాద్

ఫకీర్ చరణదాసి<br>
**జ్యోతిరాణి**

# పరమ సంత్ పరమ దయాల్ పండిత్ ఫకీర్ చంద్‌జీ మహారాజ్

## సందేశం

1. నీ నడవడిని, ప్రవర్తనను పవిత్రంగా ఉంచుకో! మనిషివి కా!
2. సదా ఆశావాదివై ఉండాలి.
3. స్మరణ మనసును శాంతింపచేస్తుంది.
4. మనసు, వాక్కు, కర్మల ద్వారా పరిశుద్ధంగా ఉండాలి.
5. నీ వ్యక్తిగత స్వార్థం కోసం ఇతరులను మోసగించకు.
6. నీ శరీరం హరిమందిరం. ప్రభువు స్వయంగా ఇందులో కొలువై ఉన్నాడు. ఆయన్ని అన్వేషించు. అవశ్యం లభిస్తాడు.
7. ఆత్మ-పరమాత్మల కలయికలో మనసే ఆటంకం అవుతుంది. మనసును వశం చేసుకో. ఆత్మ తనకు తానుగా పరమాత్మ వైపు ఆకర్షింపబడుతుంది.
8. సాధారణమైన, సరళమైన జీవనం గడుపుతూ ఉన్నతంగా ఆలోచించు.
9. అసహ్యాన్ని అసహ్యంతో తొలగించటం అసాధ్యం.
10. నీవిచ్చిన మాటను నిలబెట్టుకో. అదే మానవత.
11. కర్మ నియమం నుండి ఎవరూ తప్పించుకోలేరు.
12. నీ కోసం నీవు ఆచరించని అంశాన్ని ఇతరులకు ఎన్నటికీ వర్తింపచేయకు. నీవు పాటించని సూత్రం ఇతరులు పాటించాలని అనుకోకు.
13. నీ భారం ఇతరులపై పడదోసే ప్రయత్నం చేయకు.
14. సదా శుభసంకల్పం చేయాలి.
15. నీకు ఎవరిమీద విశ్వాసం కుదిరితే వారిని ఒక్కరినే పరిపూర్ణంగా నమ్ముకో. ఈ రోజు దేవిని, రేపు రాముణ్ణి, ఎల్లుండి కృష్ణుణ్ణి, ఆ తరువాత బాబాజీని విశ్వసించి పూజిస్తే నీ పరిస్థితి రెంటన చెడిన రేవడిలా ఉంటుంది.
16. ఇతరుల సొమ్మును ఆశించకు.
17. ఎవరి భోజనం వారే సంపాదించుకుని తినాలి.
18. స్త్రీలే జాతి నిర్మాతలు. సత్సంతానానికి జన్మనివ్వండి.

19. సత్యమైన సత్పురుషుడైన సద్గురువు శరణు వేడుకో. మోసగించే గురువుల బారి నుండి తప్పించుకో.
20. నామం జపించే ముందు నిష్కల్మషుడవు, నిజాయితీ పరుడవు కావటం తప్పనిసరి. మనసులో భేద భావాలకు, ఈర్ష్యా ద్వేషాలకు చోటివ్వకు. దానిని పవిత్రంగా ఉంచుకో. ఒకవైపు నామం జపిస్తూ, మరొక వైపు హానికరమైన ఆలోచనలు, కర్మలు చేస్తే ఆ నామమే నీకు హానిని కలిగిస్తుంది.
21. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం అభ్యాసం చేయి.
22. గురుచరణాలే ప్రకాశం. బుద్ధి, జ్ఞానం, వివేకములే గురునామం. అంతరంలో ప్రకాశాన్ని దర్శించుకో.
23. ప్రతిరోజూ దానం చేయి. నీ పేదరికం తొలగిపోతుంది.
24. ఇళ్ళల్లో శాంతి ఉండేలా చూడు. కలహాలు జరిగే ఇంట్లో ఏదో ఒక ఆపద, నష్టం సంభవించి తీరుతుంది.
25. ఎలాంటి కర్మచేస్తావో అలాంటి ఫలితం అనుభవించక తప్పదు.
26. పూర్వజన్మలోనో, ఈ జన్మలోనో నీవు చేసిన కర్మల ఫలితమే నీకు లభిస్తుంది. అంతే! నిన్నెవరూ కష్టపెట్టరు. సుఖపెట్టరు.
27. సంపూర్ణ విశ్వాసంతో నీ గురువును అంతరంలో సాక్షాత్కరింపచేసుకుని జనన మరణాల చక్రం నుండి విముక్తి పొందడానికీ, నిజగృహానికి చేరుకోవడానికి ప్రయత్నించాలి.
28. నేనెవరిని? ఎక్కడి నుండి వచ్చాను? ఎక్కడికి వెళ్తాను? అసలైన భగవంతుడెవరు? ఎక్కడుంటాడు? నిజగృహానికి ఎలా చేరుకోగలను? అని ప్రతి మనిషీ ఆలోచించాలి.
29. గురువును మనిషి అనుకోకు. ఆయన సర్వాధారుడైన పరమాత్ముడని విశ్వసిస్తేనే నీవు ఇహపరాలలో జయం పొందుతావు.
30. మానసిక, శారీరిక బ్రహ్మచర్యాన్ని విధిగా పాటించు.
31. క్షమ, ప్రేమ, శుభ సంకల్పం, శరణాగతి, నిష్కామకర్మ, బ్రహ్మచర్య పాలన నిన్ను ఉద్ధరిస్తాయి.
32. సంత్ మతంలోకి రావాలనుకుంటే ముందుగా నీవు చేయవలసిన పని

ఒకటుంది. మాంసభోజనం, మద్యపానం, వ్యభిచారం, దొంగతనం ఈ నాలుగు అలవాట్లనూ వదిలితీరాలి. లేకుంటే సాధన జరగదు.

33. నీవు ఎవరికైనా ఋణపడి ఉంటే వెంటనే చెల్లించు. ఎదుటివారు మరిచిపోతేనో, అడగకపోతేనో నీవు తిరిగి ఇవ్వకుంటే నిన్ను ఏ భగవంతుడూ, ఏ గురువూ, ఏ సంత్ మహాత్ముడూ రక్షించలేడు. ఆ ఋణం తీర్చడం కోసమైనా నీవు మరో జన్మ ఎత్తవలసి వస్తుంది.

34. సదా సజ్జన సాంగత్యములో ఉండాలి.

35. మనం అందరం ప్రకాశస్వరూపులమే!

36. పరమతత్వాధారుణ్ణి కలుసుకోవాలనే తపన కలిగినవారే దుఃఖజీవులు. అలాంటి వారిని గురుదేశానికి తీసుకుపొమ్మని నా గురువు నన్ను ఆదేశించాడు.

37. ఏదైనా పనిని ప్రారంభించదలుచుకుంటే అది తప్పక విజయవంతం అవుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో మొదలుపెట్టు. అవుతుందో, కాదోననే సంశయాలను వదలి దానిని ప్రారంభిస్తే జయం కలుగుతుంది.

38. గురుధారణ చేయడమంటే గురువు కాళ్ళకు తలవంచి మొక్కడం కాదు. గురువచనాలను ఆచరించడం!

39. సత్యమార్గాన్ని చూపించడం, వాస్తవాన్ని బోధించడం నా కర్తవ్యం. చెప్పటం వరకే నా బాధ్యత. ఆచరించే వంతు మీదే!

40. ఈ భవసాగరం నుండి నిన్ను బయటికి లాగగలిగే సమర్థుడు సద్గురువే.

41. మనిషి తన భారాన్ని ఇతరులపై వేయకూడదు. ఇదే మానవత. మీ స్వార్థం కోసం మీ సంబంధితులను వేధించటం అపరాధం.

42. జనన మరణాల చక్రం నుండి, 84 లక్షల చక్రం నుండి తప్పించుకోవాలనుకున్నవారే నా వద్దకు రావాలి. గురు సేవ చేయాలి. గురువును సేవించకుంటే ఏమీ లభించదు.

43. గురు సేవ ఎలా చేయాలి? గురువును దర్శించుకుని ఆయన వచనాలను శ్రద్ధగా వినాలి. ఆ తరువాత మననం చేసుకోవాలి. వాటిలోని సారాన్ని జీర్ణించుకోవాలి. ఆచరించాలి. అప్పుడే నీ పడవ తీరం చేరుతుంది. ప్రతి రోజూ సత్సంగం చేయాలి. గురువచనాలను వినాలి.

# సత్సంగ సుధ

## ఒకటవ భాగం నుండి తొమ్మిదవ భాగం వరకు . . .

నిబల అబల అజ్ఞానులను గురుదేశానికి తీసుకువెళ్ళడానికి, తమ సత్సంగసుధలు పంచి జీవులను అమరులను చేసి, ఆది ధామానికి చేర్చడానికి సంత్ అవతారం ధరించి, అనామి ధామం నుండి దిగి వచ్చిన పరమసంత్ పరమదయాల్ పండిత్ ఫకీర్ చంద్‌జీ మహారాజ్ వేలాది సత్సంగ ప్రవచనాలిచ్చారు. అనేక గ్రంథాలు రాశారు. ఆ రోజుల్లో ఆయన ముఖారవిందం నుండి సాక్షాత్తూ విన్నా భాష అర్థం కాని వారు ఎందరో ఉన్నారు. హిందీ భాష నుండి వాటిని తెనిగించుకుని అందరికీ అందుబాటులోకి తేవాలనేది పూజ్యులు, గురుదేవులు ఆనందరావు మహారాజ్‌గారి లక్ష్యం. ఆ ప్రయత్నంలో ఇప్పటి వరకు పరమదయాల్ ఫకీర్‌చంద్ మహారాజ్ సత్సంగాలను కొన్నింటిని తొమ్మిది భాగాలలో అనువదించుకుని ప్రచురించుకున్నాం. ఇది పదవభాగం. సత్సంగసుధ గత తొమ్మిది భాగాలలో ప్రచురించిన సత్సంగ వివరాలు ఇవి.

**1. సత్సంగ సుధ - ఒకటవ భాగం** (1992లో ప్రచురితం)

1. సంత్ మతానికి అర్హులు
   11-11-1967 మానవతామందిరం, హోషియార్‌పూర్.
2. గురు స్వరూపం
   8-4-1979 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**2. సత్సంగ సుధ - రెండవ భాగం** (1995లో ప్రచురితం)

1. 6-3-1975 ఇటార్సీ సత్సంగం.

**3. సత్సంగ సుధ - మూడవ భాగం** (1995లో ప్రచురితం)

1. తీసుకోవటం-ఇవ్వటం-మానవతామందిరం, హోషియార్‌పూర్
   7-12-1980
2. మోహన్‌లాల్ నయ్యర్‌కు రాసిన లేఖ
3. దానం 27.4.1975 మానవతామందిరం-హోషియార్‌పూర్
4. దుఃఖం 6-11-1980 మానవతామందిరం-హోషియార్‌పూర్
5. ఫకీర్ అంతిమ గురుపూర్ణిమ వచనములు - 17-7-1981

**4. సత్సంగసుధ - నాలుగవ భాగం** (1998లో ప్రచురితం)

1. మానసిక జీవనం

(1972 'మనుష్యబనో' సెప్టెంబర్ సంచిక నుండి)

2. పరమదయాళుని ప్రబోధనలు
(1993 'మనుష్యబనో' సెప్టెంబర్ సంచిక నుండి)
3. ప్రార్థన - అమూల్య వచనములు
(మానవ మందిర్ నుండి)
4. రక్షా బంధనం
('మనుష్యబనో' సంచిక నుండి)
5. అనుభవ జ్ఞాన ప్రకాశ్
(లక్ష్మీనారాయణ మందిరం, సికింద్రాబాద్‌లో 25-1-1972న ఇచ్చిన సత్సంగం)
6. తనువు, మనసు అర్పణ చేయటం
(1968 అక్టోబర్ 'మనుష్యబనో' సంచిక నుండి)
7. శ్రేష్ఠమైన సంతానం
(1968 సెప్టెంబర్ 'మనుష్యబనో' సంచిక నుండి)
8. మనసా, వాచా, కాయా, కర్మణా పవిత్రత
(సత్ సనాతన ధర్మం నుండి)
9. ఎన్నికలు
(1966లో ఇచ్చిన సత్సంగం)
10. బసంత్ పంచమి
(3-2-1979న హన్మకొండలో ఇచ్చిన సత్సంగం)

**5. సత్సంగసుధ - ఐదవ భాగం** (1999లో ప్రచురితం)

**సారంలోని సారం**

హన్మకొండలో ఇచ్చిన సత్సంగాల సంపుటం

1. మొదటి సత్సంగం - 9-2-1962 ఉదయం
2. రెండవ సత్సంగం - 9-2-1962 సాయంత్రం
3. మూడవ సత్సంగం - 10-2-1962 ఉదయం
4. నాలుగవ సత్సంగం - 10-2-1962 సాయంత్రం
5. ఐదవ సత్సంగం - 11-2-1962 ఉదయం
6. ఆరవ సత్సంగం - 11-2-1962 సాయంత్రం
7. ఏడవ సత్సంగం - 12-2-1962 ఉదయం

8. ఎనిమిదవ సత్సంగం - 13-6-1962 ఉదయం (కరీంనగర్)
9. 25-5-1979న హోషియార్‌పూర్ మానవతామందిరంలో ఇచ్చిన సత్సంగం

**6. సత్సంగసుధ - ఆరవ భాగం** (2000లో ప్రచురితం)

**గురువందన**

1. ప్రథమ సత్సంగం - దయాల్ ధామ్ 28-2-1965
2. రెండవ సత్సంగం - దయాల్ ధామ్ ఉదయం 1-3-1965
3. మూడవ సత్సంగం - అలీగఢ్ రాత్రి 1-3-1965
4. నాలుగవ సత్సంగం - అమృతధార - అలీగఢ్ 23-2-1965
5. ఐదవ సత్సంగం - మానవత - అలీగఢ్ 25-2-1965

**పాంచనామవ్యాఖ్య**

1. ఒకటవ శబ్ద స్థానం
2. రెండవ శబ్ద స్థానం
3. మూడవ శబ్ద స్థానం
4. నాలుగవ శబ్ద స్థానం
5. ఐదవ శబ్ద స్థానం

**గరుడ పురాణ రహస్యం** 1.ప్రథమ సత్సంగం 19-1-1964-హన్మకొండ

**7. సత్సంగ సుధ - ఏడవ భాగం** (2000లో ప్రచురితం)

1. **గురు పూర్ణిమ** 24-6-1971 మానవతామందిరం, హోషియార్‌పూర్.
2. **గురు పూర్ణిమ** 4-7-1974 మానవతామందిరం, హోషియార్‌పూర్.
3. **గురు పూర్ణిమ (ఆ ఇంటి అన్వేషణ)** 18-7-1970 మానవతామందిరం, హోషియార్‌పూర్.
4. **చివరి గురు పూర్ణిమ** 20-8-1980 మానవతామందిరం, హోషియార్‌పూర్.

**నవ వివాహితులకు ఉపదేశం**

1. 1-5-1968 మానవతామందిరం, హోషియార్‌పూర్
2. 1-1-1975 నూతన సంవత్సరం-మానవతా మందిరం, హోషియార్‌పూర్
3. 21-7-1974 శ్రావణ మాసం-మానవతామందిరం, హోషియార్‌పూర్
4. 14-1-1969 బొంబాయి సత్సంగం
5. 31-5-1970 పరమశాంతి-అమృత్‌సర్

6. సారతత్వసత్యం - శాంతి - వాస్తవం.
7. 25-3-1973 - ప్రతిష్ఠించని దేవుడు

**సంత్ మతం - ఆత్మానుభూతి** (మానవతా మందిరం - హోషియార్‌పూర్)

8. సత్సంగం ద్వారా జ్ఞానప్రాప్తి - 11-1-1973
9. వేర్పాటు భక్తి వలన ముక్తి లభించదు - 14-1-1973
10. స్మరణ, ధ్యానం, భజనల ద్వారా ఇష్ట ప్రాప్తి - 21-1-1973
11. సాధన ద్వారా బ్రహ్మలోక ప్రాప్తి - 22-1-1973
12. నిజమైన రహస్యం - 17-11-1973
13. సత్యమేవ జయతే - 23-12-1973

**8. సత్సంగ సుధ - ఎనిమిదవ భాగం** (2001లో ప్రచురితం)

**చండీగఢ్‌లో అమృత వర్షం**

(1) 28-5-1977 చండీగఢ్
(2) 29-5-1977 చండీగఢ్
(3) 30-5-1977 చండీగఢ్
(4) 5-6-1977 చండీగఢ్

**9. సత్సంగసుధ - తొమ్మిదవ భాగం** (2003లో ప్రచురితం)

'సంత్ మతం - ఆత్మానుభూతి' ఇందులోని అన్ని సత్సంగాలూ మానవతామందిరం హోషియార్‌పూర్‌లో ఇచ్చినవే!

1. గురువే అన్నీ అంతా 28-1-1973
2. శబ్ద మహిమ 9-2-1973
3. నిర్వాణ పదం 10-2-1973
4. గురు కృప 11-2-1973
5. భజన ఏమిటి? 16-4-1973
6. గురువిచ్చే కానుక 13-5-1973
7. గురు మతం మహిమ 14-10-1973
8. సంత్‌మతంలోని అసలైన శిక్షణ 21-10-1973
9. కర్మ విచారం 28-10-1973
10. భజన ఎందుకు అవశ్యకం? 16-11-1973
11. అజ్ఞానంతో కూడిన ఆవేశం 25-11-1973
12. సత్యసాధన 9-12-1973
13. మంగళం అశబ్ద అరూప 15-4-1973

# వందన

వందనమ్ సత్ జ్ఞాన్ దాతా, వందనమ సత్ జ్ఞాన మయ్ ।
వందనమ్ నిర్వాణ రాతా, వందనమ్ నిర్వాణ మయ్ ॥

భక్తి ముక్తి యోగ యుక్తీ, ఆప్ కే ఆధీన సబ్ ।
ఆప్ హీ హై సింధు సద్గతి, జీవ జంతూ మీన సబ్ ॥

ఆప గురు సద్గురు దయా, అవుర్ ప్రేమ కే భండార్ హై ।
ఆప్ కర్తా ధర్తా హై, కర్తార్ జగదా ధార్ హై ॥

రిద్ధి సిద్ధి శక్తి నవనిధి హై చరణ్ మే ఆప్ కే ।
బచ్‌గయా భవ దుఃఖ సే జో ఆయా శరణ్ మే ఆప్ కే ॥

భక్తి దీజే నామ కీ, సత్ నామ మే విశ్రామ దే ।
రాధాస్వామీ అపనా కీజే, రాధాస్వామీ ధామ దే ॥

# గురు నానక్ బోధ

ఈ రోజు గురునానక్ జన్మదినం. నేను హిందువును, బ్రాహ్మణుడను. వేద శాస్త్రాలను విశ్వసించేవాడిని. ఆ సర్వధార సర్వేశ్వరుని పై ఉన్న భక్తి తత్పరత మహర్షి శివవ్రత్‌లాల్‌జీ మహారాజ్ పవిత్ర చరణాలలోనికి తీసుకువెళ్ళింది. ఆయన ఎంతో ప్రయత్నంతో నా సురత్ (ఆత్మికధార)ను ఈశ్వరభక్తి, ఇతర భక్తుల నుండి పక్కకు తప్పించి గురుభక్తిలో, నామభక్తిలో నిలిపారు. 'బచన్‌సార్' అనే పుస్తకం ఉంది. నేను బగ్దాద్‌లో ఉండగా ప్రతిరోజూ నా పేరిట ఒక శబ్దమును మహర్షి శివవ్రత్‌లాల్‌జీ మహారాజ్ రాసేవారు. అందులో ఆయన నాకు సంత్ మతం వైపు వచ్చేందుకు సూచనలిచ్చారు. సంత్‌లలో సంత్ కబీర్, రాధాస్వామీ దయాల్, నానక్ సాహబ్‌లను ప్రశంసించారు. పైన చెప్పిన 'బచన్‌సార్' పుస్తకంలో ప్రతి ఒక సంతును గురించి తొమ్మిది, పది దోహాలను రాశారు. నేను సత్యప్రియుడనైన మనిషిని పరీక్షించి చూడనంత వరకు ఏ విషయాన్నీ నేను అంగీకరించలేదు.

గురునానక్ సాహబ్ ఏ బోధ చేశారు? సత్‌నామం, సచ్‌ఖండం అనగా సత్‌నామ జపం, సచ్ ఖండంలోకి చేరటం. ఆ పరమాత్మ పేరు ఆయన అకాలపురుషుడని పెట్టుకున్నాడు. హిందువులలో పూర్ణిమ, అమావాస్య రోజులను చాలా ముఖ్యమైనవని చెబుతారు. ఎందుకు? పూర్ణిమ అంటే

ఏమిటి? అందులో పూర్ణచంద్రుడు (ప్రకాశం) ఉంటాడు. అమావాస్యకు అన్ని వైపుల నుండీ చీకటే ఉంటుంది.

సచ్ ఖండం లేక సత్‌నామం లేక అకాలపురుషుని దగ్గరికి చేరుకోవడానికి రెండు దారులున్నాయి. **ఒకటి పూర్ణిమ,** రెండవది అమావాస్య. పూర్ణిమ- మన మనసు స్థితి. మన జీవనంలో మానసిక శారీరక అవసరాలు తీర్చే వసతులన్నీ ప్రాప్తిస్తాయి. అనగా జీవితాన్ని సంతోషంగా గడపటం కోసం మన శారీరక, మానసిక స్థితులకు అవసరమైన వస్తువులు మనకు లభిస్తుంటాయి. ఈస్థితి ప్రాప్తించిన వారే ఈ సత్ నామం లేక సచ్ ఖండం లేక అకాలపురుషుని ప్రాప్తించుకోగలుగుతారు. మనిషికి జీవనంలోని శారీరక, మానసిక ఆవశ్యకతలే పూర్తికాకుంటే అతని సురత్ ఏ విధంగానూ శాంతిగా ఆ గమ్యమును చేరజాలదు. ఆ స్థితిని పొందజాలదు. ఇది గురునానక్ మార్గం.

**రెండవది అమావాస్య** మార్గం. ఈ వస్తువును రాజులు, మహారాజులు గానీ లేదా ప్రాపంచిక ఆవశ్యకతలు పూర్తి అయిన వారు గానీ ప్రాప్తించుకునే వీలుందని ఋషులు త్యాగమార్గమును రూపొందించారు. అన్నీ త్యాగం చేయి. నీకు ఏ వస్తువూ అవసరం అని అనిపించకూడదు. మనసుకు సంతోషం కలిగించడానికి రెండు ఉపాయాలు. ప్రతి వస్తువు పూర్తిగా ప్రాప్తించాలి. అనుకున్న వస్తువులన్నీ లభ్యమై ఇక ఏ లాలసా ఉండకూడదు. లేదా అన్నిటినీ త్యాగం చేయాలి. ఈ రెండింటిలో ఏది జరిగినా మనసు స్థితి సరైనదిగా ఉంటుంది. మనం ప్రాపంచికులం. ఈ సత్‌నామం లేక అకాలపురుషుని ప్రాప్తించుకునే ప్రయత్నం చేసి విఫలమవుతుంటాం. ఇది ఆచరణలో చూపవలసిన జీవనం. మనసులో ప్రపంచ సంబంధమైన ఆశలు, ఆవశ్యకతలు, కోరికలు మిగిలి ఉండగా నీవు ధ్యానం చేస్తే సత్ నామం లభించదు. మనమంతా ప్రయత్నం చేస్తుంటాం. ఆ మార్గమును సర్వసంపన్నులైనా ప్రాప్తించుకుంటారు. లేదా మనసుతో సర్వస్వమును పరిపూర్ణముగా త్యాగం చేసిన వారైనా ప్రాప్తించుకుంటారు.

## పూర్ణిమ అమావాస్యల మహిమ

ఈ రోజు ఒక వ్యక్తి లోపల అమావాస్య స్థితి వచ్చింది అనగా పూర్ణ త్యాగస్థితి వచ్చింది. ఒకరికి అన్నీ ప్రాప్తించాయి. అందులో పూర్ణ త్యాగం కూడా ఉంది. సంపూర్ణజ్ఞానం లభించనంతవరకు ఆ వ్యక్తి కూడా సత్‌నామం,

సచ్ఖండం లేక అకాలపురుషుని పొందజాలడు. సత్యమైన విషయం చెబితే సంప్రదాయాలవారు, పంథాయిలవారు పోట్లాడతారు. గురునానక్ సాహబ్‌కు సత్‌నామం, సచ్ఖండముల గురించిన ఈ జ్ఞానం ఎప్పుడు కలిగింది? ఆయన సత్యమైన వ్యాపారం చేసినప్పుడు, సాధువులను కలిసినప్పుడు, సుల్తాన్‌పుర్ లోధీలో సరుకులు తూచినప్పుడు కలిగింది. నా అనుభవం ప్రకారం దాని తరువాతే సత్‌నామం లేక సచ్ఖండం లేక అకాలస్థితిగురించి ఈయనలో జ్ఞానం కలిగిందనిపిస్తోంది. ఆయన ఇలా రాశారు-

"నానక్ కే సంశయ మిటే, సత్‌గురు మిలే కబీర్" సత్ గురు కబీర్ బాహ్య పురుషుడని నేనంను. సద్గురువు గురునానక్ సాహబ్ అంతరంలో ప్రగటమయ్యాడు. బాహ్య ప్రభావమును కలిగించి గురునానక్ లోపల సద్గురువు ప్రగటం కావడానికి ఏదో ఒక కారణం తప్పక ఉండే ఉంటుంది. నాకు సైతం ఓ కారణం ఏర్పడింది. నాకు జ్ఞానప్రాప్తి లేదా సద్గురువు ప్రాప్తి మీ సత్సంగీయుల వలన కలిగింది. దీనికి కారణం దాతాదయాల్‌జీ అయినా మీరు సాధనాలయ్యారు. నేనెవరి అంతరంలోకీ వెళ్ళలేదనేది నా అనుభవం. రిద్ధిసిద్ధి లేక అంతరంలో ఉద్భవించిన రూపులు, రంగులు కల్పితములు, మాయకు సంబంధించినవి అయి ఉండవచ్చు. నా మనసు ఆట అంతా నా కల్పనయే అనే జ్ఞానం నాకు లభించింది. నా అలోచనా విచారం ఎలా ఉందో అలాగే నా స్థితీ ఏర్పడింది.

ఇప్పుడు నేను ప్రపంచంలో ఒక రాజు వలె ఉంటాను. తినడానికి భోజనం లభిస్తున్నది. ఉండడానికి ఇల్లుంది. ఉరుకులు పరుగులు తీసే అవసరం నాకు లేదు. ఫలితంగా నా మనసు స్థితి ఎలా అయిందంటే ఇక నాకు ఏ కోరికా లేదు. నాకు ఏ వస్తువూ అవసరం లేదు. దానితోపాటే నా లోపల ఎన్ని సంకల్పాలు, రూపురేఖలు ఉద్భవించేవో ఇవన్నీ మనసు కల్పనలేననే జ్ఞానం కలిగింది. నేను ఆ నామమును స్వీకరించడానికి వివశుడనయ్యాను. అది ఎల్లవేళలా నా లోపల ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. దానిని వింటూ వింటూ ప్రకాశ, శబ్ద మండలాలలోనికి వెళ్ళిపోతాను. అదే సచ్ఖండం. ఇదీ నా జీవనం. నా మొదటి జీవనంలో రూపులు, రంగులు, రేఖలు ఉండేవి. అవి అన్నిటికన్నీ మాయ అని బుజువైపోయింది. ఈ సత్యం నాకు నా నిజ అనుభవముల ఆధారముగా ప్రాప్తించింది. గురునానక్‌జీ సత్‌నామం, సత్‌ఖండం, అకాలపురుషుని బోధన నిచ్చాడు. దాని వలన నా

మనసు లోపలి ఒక అన్వేషణ, కోరిక, ఇచ్ఛ, వాసనా, అజ్ఞానం లేక ద్వైదీభావన సమాప్తమై పోయాయి.

ఈ సురత్ శబ్దయోగం బోధన ప్రాచీన కాలంలోనూ ఉండి ఉండవచ్చు. ఎందుకంటే ముండకోపనిషత్తులో, దీని సంకేతం లభిస్తుంది. కానీ ఇది సర్వసాధారణంగా ప్రచలితమై, వ్యాప్తమై లేదు. కనుక ఈ బోధనలకు కలియుగంలోని సంతులే అధిక ప్రచారం కావించారు. ఆ సంతులు కబీర్‌గారు, గురునానక్ గారు, స్వామీజీ గారు.

## సురత్ శబ్ద్

సురత్ శబ్దయోగం ఎందుకు వచ్చింది? మానవ జీవనం ఏదో ఒక వస్తువును అన్వేషిస్తూ వస్తున్నది. దాని అనుభవం అయినకొద్దీ ముందుకు సాగుతుంటుంది. మన ప్రాపంచిక జీవితంలో జీవనపద్ధతులు, రీతిరివాజులు, నడవడికలు మారిపోయాయి. యుద్ధం పద్ధతులు మారిపోయాయి. రీతిరివాజులు ఎందుకు మారాయి? మానవజీవనం అనుభవంతో వస్తోంది. ఈ కలియుగంలో నామం, అనహదవాణి, సత్‌నామం, సచ్‌ఖండం, అకాలపురుషుడు లేక అనామీ పదం మొదలైన శబ్దములు పాతుకుపోయాయి. ఇవాళ కూడా శ్రీహంసరాజు ఘయీ కాన్‌పూర్ వాస్తవ్యుడు వచ్చాడు. ఇతడు కూడా ఏదో ఒక వస్తువు కావాలనే లాలసతో బ్యాస్‌లో గంప నెత్తుకునే సేవచేసేవాడు. ఇతని కోసం సత్సంగమిస్తున్నాను. నామం ఏమిటి? అది ఎవరికి లభిస్తుంది? దీనికి అర్హులు ఎవరు? ఈ నామం ప్రతి ఒక్కరి కోసం కాదు. సంతులు ఎందుకు బీజం వేశారో తెలియదు. బహుశా ఈజన్మలో కాకుంటే వచ్చే జన్మ లేదా ఆ తరువాత వచ్చే జన్మలో ఈ నామసంస్కారం ఉంటుందని కాబోలు. మరి ఈ నామం వలన లాభమేమిటి? "ఫకీర్ నీకు ఈ సురత్ శబ్దయోగం వలన ఏం లభించింది" అని నన్ను నేను ప్రశ్నించుకుంటాను.

జీవితంలోపల ఉండే ఒక రకమైన పెనుగులాట ఈ సాధన వలన సమాప్తమైపోయింది. ఎందుకంటే పెనుగులాట చేసేది నా మనసే. మనసే ఉండనప్పుడు ఎవరు పెనుగులాడతారు? మన బుద్ధి, మన పరిశోధన లేక ఏదో వస్తువును ప్రాప్తించుకునే తెలివి ఉన్నంత వరకు పెనుగులాట సదా ఉంటుంది.

ఈపెనుగులాట నుండి బయట పడడానికి 'మనసుకున్న శక్తి'ని అర్థం చేసుకోవాలి. ఎందుకంటే మనసు చాలా బలవత్తరమైనది. పెనుగులాటకు ముఖ్యకారణం మన జీవన ఆవశ్యకతలు. ఎవరికైనా మొదట అవసరాలు పూర్తికావాలి. ఆవశ్యకతలు మిగిలి ఉండకూడదు. అప్పుడే అతడు ముందుకు పోగలుగుతాడు. కనుక పూర్ణిమ, అమావాస్యల మహిమ, గొప్పదనం ఉన్నాయి.

నాకు లభించిన సురత్‌శబ్దయోగ బోధనను చెబుతాను. మిస్టర్ ఘయీకి నేను గురువును కాదు. ఈయన గురువు బ్యాస్‌కు చెందిన బాబా చరణ్‌సింగ్‌గారు. నేను ఇతడి సోదరుడిని. ఎవరికైనా విషయాన్ని వివరించాలంటే, ఎవరినైనా ఊబిలోనుండి, బురదలోనుండి బయటికి తీయాలంటే గురువే కానవసరం లేదు. నన్ను చిన్నాన్న, అన్న, లేదా స్నేహితుడు ఏదో ఒకటని అనుకో అని వ్యాస్‌కు చెందిన బాబా సాంవలే శాహ (సావన్‌సింహ) అనేవాడు.

దాతాదయాల్ జీ అన్నాడు -

"సున్ ఫకీర్ తోహి భేద్ బతావూఁ । శబ్దయోగ ఖుల్ కర్ జతలావూఁ ॥
సహస్ కఁవల్ దల్ హై అనేక్ । ఇస్ పద్ మే నహీఁ సూర్యే ఏక్ ॥"

ఈ సహస్రదళ కమలం ఒక భయపెట్టేది (ఆదిపురుషుడు)గా చూపబడింది. ప్రస్తుతం శబ్దయోగం కూడా భయపెట్టేదిగా అనిపిస్తుంది. భయపెట్టేదానిలాగే ఉంటుంది. ఎవరికోసం? ఆశల నుండి బయటికి రాలేకపోతున్న వారికోసం అది భయపెట్టే దానిగా అన్పిస్తుంది.

ఇక్కడ కూర్చున్న ఈ రామరఖీ కొడుకు జబ్బుపడ్డాడు. ఈమె అభ్యాసిని. నన్ను ప్రేమగా పూజిస్తుంది. కానీ సాంసారిక మోహం ఉన్నందున ఆమె ఏ నామమును స్మరిస్తున్నదో, స్వీకరించిందో అది ఈమెకు ఎంత వరకు సాయపడుతుందో చూడాలి. ఏ కొడుకూ లేడు. ఏ తండ్రీ లేడు ఎవరికెవరూ ఏమీకారనే జ్ఞానం కలగనంతవరకు ఆ మోహసంబంధం ఎంత ప్రయత్నించినా ముందుకు పోనివ్వదు. ఈ నామం సర్వసాధారణ వస్తువు కాదు. అందరి కోసం కాదు.

విషయన్ సే జో హోయ్ ఉదాసా । పరమారథ్ కే జా మన్ ఆసా ॥
ధన్ సంతాన్ ప్రీతి నహీఁ జాకే । ఖోజత్ ఫిరే సాధు గురు తాకే ॥

ఈ రామరఖీ లోపల అనేక చమత్కార సంఘటనలు జరిగాయి. నా రూపం ఈమెకు అనేక రకాల సహాయాలు చేసిందట. ఓరోజు నా రూపం అమె అంట్లన్ని తోమేసింది. ఈ రామరఖి ఇతర తల్లుల వలె కొడుకు జబ్బును గురించి ఎక్కువగా దుఃఖపడదు. అయినా దుఃఖం నుండి ఈమె కూడా తప్పించుకోలేకపోయింది. కనుకనే నేను ఈ సురత్ శబ్దయోగమును ప్రతి మనిషికీ ఇవ్వడానికి వ్యతిరేకిని. దాతా దయాల్ జీ కథనం ప్రకారం మొదటి శ్రేణి ఏమిటి?

## సహస్ర దళ కమలం

నీ మనసులో అనేక ప్రకారాల విచారాలు పుదుతుంటాయి. నీకు ఒక వేళ ప్రాపంచిక ఆశలు, కామనలు లేకుంటే, నీవు పూర్తిగా త్యాగివే అయినా నీవు ఒంటరిగా కూర్చుని ఉన్నప్పుడు మనసు అనేక రకాల ఆలోచనలను చేస్తుందని నా అనుభవం రుజువు చేస్తున్నది. నీవు అన్ని రకాలుగా సుఖంగా ఉన్నావు. అయినా మనసు సంకల్పవికల్పాలను చెలరేపుతుంటుంది. ఈ సంకల్పములను ఆపేటందుకు ఇష్టుడిని లేదా రూపమును ఏర్పర్చవలసి వస్తుంది. అయన ధ్యానం వలన అప్పుడు మనసు అనేక ప్రకారాల విచారాలను చెలరేపదు. ఒకరూపంలో ఏకాగ్రం అవుతుంది.

యహ విరాట్ కా రూప్ కహావే । దో ప్రకార్ కే శబ్ద సునావే ॥

ఈ మనసు స్థానం విరాట స్వరూపం. శాస్త్రాలలో భగవంతుని రూపాలు మూడని విశ్వసించబడింది. ఒకటి విరాటరూపం. రెండవది అవ్యాకృతరూపం. మూడవది హిరణ్యాగర్భరూపం. అనగా ఒకటి దేహం, రెండవది మనసు, మూడవది ఆత్మ.

ఇదే విధంగా మనసు మన అంతరంలో ఎల్లవేళలా సంకల్పాల్ని చేస్తుంటుంది. ఏ ఇచ్ఛ, కోరిక లేకున్నా సంకల్పములను చెలరేపుతుంటుంది. ఎందుకంటే ఇది ప్రకృతి. ఇది ఏకత్రితం అయితే అంతరంలో ధ్వనించే శబ్దం ఘంటికతో సమానంగా ఉంటుంది. ఈ గంట మొదలైన శబ్దం అంతరంలో ఎందుకు అవుతుంది? "సార్ కా సార్" "సారంలోని సారం" (సత్సంగ సుధ 5వ భాగం) అనే పుస్తకంలో నేను దానిని వివరంగా వర్ణించాను. సాధన చేయటం వలన నీవు మనసుపై అదుపును సాధించగలుగుతావు. అయినా నీవు ఎల్లవేళలా ఘంటాశబ్దం వినజాలవు.

ఎందుకంటే ఒక శ్రేణిని దాటాక ఇక మళ్ళీ అది వినిపించదు. కానీ రానున్న స్థాయిలోని శ్రేణిలో ఉండే శబ్దం నెమ్మదిగా క్రమంగా వినిపిస్తుంటుంది. ఎలాగంటే నీవు బాల్యదశను అనుభవించావు. ఇప్పుడు కావాలని నీవు కోరినా ఆ చిన్ననాటి ఊహలు, ఆలోచనా విచారాలు మళ్ళీ రావు. యుక్తవయస్సులో కామం అనుభవించావు. ఇప్పుడు వార్ధక్యంలో అదే కామమునకు సంబంధించిన ఆనందం రావాలంటే కలగటం అసంభవం. ప్రతి పనికీ ఒక దశ ఉంటుంది. కొంచెం సాధన చేయి. మనసు వశంలోకి వస్తే ఇక మళ్ళీ ముందుకు నడువు.

జోతి నిరంజన్ మాయా ఈశ్వర్ । ప్రగటే స్థూల్ రూపధర్ ॥

మనసు ఉత్పత్తి ఆత్మ లేదా ప్రకాశంతో జరిగింది. కనుక మనసు ఏకాగ్రమైనప్పుడు ప్రకాశం ఒకసారి తెలుపు, మరోచోట ఎరుపు, మరోసారి జ్యోతిరూపముద్దై ఉంటుంది. మనసు వ్యవస్థ ఏర్పాట్ల కారణంగా విచారాల ననుసరించి లేక మానసిక ప్రకృతి ననుసరించి నీలోపల ప్రకాశం పుడుతుంది. ఉదాహరణకు సూర్యుడు ప్రాతఃకాలంలో ఉదయిస్తాడు. ప్రాతః సాయం కాలాలలో ఎరుపు రంగులో కనిపిస్తాడు. వాస్తవానికి సూర్యుడు ఎరుపుగా లేడు. కాని ధూళీ, గాలిదుమారం కారణంగా ఎర్రగా కనిపిస్తాడు. ఎందుకంటే మొదటి శ్రేణిలో ప్రకృతి, పురుషుడు సృష్టి రచన చేస్తారు. అప్పుడు జ్యోతి ఆకృతిలో ఆత్మ కనిపిస్తుంది. సహస్ర నేత్రాలకు, సహస్రకర్ణాలకు, సహస్ర కళలకు ఇది స్థానం. మనసు లోపల అనేక రకాల ఆలోచనా విచారాలు వెలువడుతుంటాయి. దీనిపేరు సహస్రదళకమలం.

దేఖ్ విరాట్ కీ అగమ ఛవి, చిత్ మే హో పరసన్న్ ।
తబ్ త్రికుటీ కీ ఓర్ చల్, ధర్ గురు మూరత్ మన్ ॥

సహస్రదళ కమలం నుండి దశమద్వారం వరకు చేసే సాధనను పూర్ణిమ సాధన అంటారు. ఎందుకంటే ఈ సాధన చేసేవారి రకరకాల ఇచ్ఛలు - కోరికలు నెరవేరుతుంటాయి.

సోహంగం నుండి ప్రారంభించే మార్గం కూడా ఉంది. అది సన్యాసుల మార్గం. వారు కింది శ్రేణులను విడిచిపోతారు. వారికి మనసు ఇచ్ఛలపై, ఆనందంపై ఏ ప్రేమ, తత్పరత, ఆకర్షణా ఉండదు. వారు మనకంటే మంచివారే! శీఘ్రమే గమ్యానికి చేరుకుంటారు. కానీ ప్రపంచంలోని

మనానందం, వివేకానందం, జ్ఞానానందముల గురించి వారికి తెలియవు. ఆత్మానందం పొందుతారు. కానీ ఇతర ఆనందాలు పొందలేరు. గృహస్థులది పూర్ణిమ మార్గం. సన్యాసులది అమావాస్య మార్గం.

## . త్రికుటి

త్రికుటి పద్ మే హై ఓంకారా - త్రిలోకీ కా సార్ పసారా ॥

మనసు అంతరంలో నుండి తమోగుణ, రజోగుణ, సత్వగుణ ధారలు వెలువడుతుంటాయి. ఇది మూడింటి మాయాజాలం.

అ-ఉ-మ- కా శబ్ద రసాల్ । ధుని ప్రగటే సున్ చిత్త్ సంభాల్ ॥

ఇక్కడ వినిపించే ధ్వనిని కొందరు బమ్ బమ్ అనీ, మరికొందరు అల్లాహూ అనీ, ఇంకొందరు ఓమ్ అనీ, మేఘగర్జనకు సమానమనీ అంటూ ఉంటారు. సముద్రంలోని నీరు మేఘంగా రూపు దాలుస్తుంది. వాటి రాపిడికి మేఘం గర్జిస్తుంది. ఇదేవిధంగా మన వృత్తి ఏకత్రితం అయితే ధ్వని పుడుతుంది.

లాలీ ఊషా దృష్టి మే ఆయీ । సురత్ దేఖ దేఖ హరషాయీ ॥

ఇక్కడ గురువు రూపం ఎరుపు వర్ణంలో ఉంటుంది. ఏదైనా వస్తువును గట్టిగా పట్టుకుంటే ముఖంపై ఎరుపుదనం వస్తుంది. ఇదే విధంగా ఎప్పుడైతే మనసు గురుస్వరూపమును దృఢంగా ధ్యానిస్తుంటుందో మనసు లహరుల ఉధృతం వలన అక్కడ అరుణిమ వచ్చేస్తుంది. ఏదైనా వస్తువును గట్టిగా పట్టుకుంటే ముఖంపై ఎర్రదనం వచ్చినట్లే అక్కడ గురువు యొక్క రూపం, ఎర్రగా కనిపిస్తుంది. కానీ ఆ ఎరుపుదనం గురువు మూర్తి కాదు. నీ మనసును ఉధృతం చేయటం వలన ఎరుపుదనం వచ్చింది. ఆ ఎరుపు స్వరూపమే కనిపించింది.

లాలీ మేరే లాల్ కీ, జిత్ దేఖూఁ తిత్ లాల్ ।
లాలీ దేఖన్ మైఁ చలీ, మై భీ హో గయీ లాల్ ॥

ఇదీ ఎరుపుదనం యొక్క సిద్ధాంతం. ఇది సుగమమైన, సరళమైన మార్గం. కఠినమైనది కాదు- ఏమీ ఆలోచించకుండా, అర్థం చేసుకోకుండా ఎక్కడో విన్న మాటలను జ్ఞాపకం చేసుకుని నామం తీసుకుంటారు. అభ్యాసం చేసేవారికి ఇది కఠినం. వీరికి మరో కష్టం ఏమిటంటే నామం

ఉపదేశించిన గురువు పండితుడు కాదు. నిజ అనుభవం-స్వానుభవం కలగలేదు. పుస్తకాలలో రాసిన మాటలను చెబుతుంటాడు.

గురునే ధారా లాల్ స్వరూప్ । శ్రుతి సంయుక్త్ త్రిలోకీ భూప్ ॥

గురువు నీ మనసే! దాతాదయాల్ రాశారు.

యహ మన్ సమఝ న యోగ్ సాధో, యహ మన్ సమఝ న యోగ్ ॥
మన్ హీ గురు అవుర్ మన్ హీ చేలా, నాహీఁ జానే లోగ్ ॥
సత్ రజ్ తమ్ కీ ధారా తీన్, ప్రగటీ యహాఁ సే సున్ సున్ చీన్హ ॥

ఒకవేళ గురువు రూపం వేరే అయి ఉంటే మూడు ధారలు ఎక్కడి నుండి వెలువడుతాయి? అది నీ మనసే! నీ రూపమే! కొందరు బాబా చరణ్‌సింగ్, మరికొందరు బాబా ఫకీర్, ఇంకొందరు కృష్ణుడు, రాముడు మొదలైన రూపాలలో విశ్వసిస్తారు. అమాయకులు, అజ్ఞానులైన జీవులకు తెలియదు. విషయాన్ని వారికి మరొకరకంగా చూపించటం జరిగింది.

వేద ధామ్ ప్రణవ దశా, సహజ ఉద్గీత్ కా సాజ్ ।
రాగ్ సునావేఁ అద్భుతీ, తీన్ త్రికుటీ దల్ సాజ్ ॥

వేదం అంటే జ్ఞానం. జ్ఞానమే వేదం. త్రికుటి స్థానంలో మనసు ఏకాగ్రం చెందినప్పుడు జ్ఞానం ఉద్భవిస్తుంది. ఒకవేళ ఆ జ్ఞానం ఆధ్యాత్మిక ప్రాప్తికోసం అయితే ఆధ్యాత్మికం, సైన్స్ వాళ్ళయితే ఆటంబాంబు మొదలైన వాటితయారీ కోసం.... అలాగే ఇంజినీరింగ్, వైద్యరంగం తదితర రంగాలలో ఆలోచించేవారైతే ఆయా రంగాలలో పరిపూర్ణత ప్రాప్తించుకుంటుంది. ఆధ్యాత్మిక జ్ఞానం ఉన్న వేదాలలో ఓం ద్వారా ఆధ్యాత్మికత, ఇతర మార్గాల వారికి ఇతర పద్ధతులు. త్రికుటిలో ఎటువంటి కోరికతో సాధన చేస్తే అలాంటి జ్ఞానమే కలుగుతుంది. కనుక త్రికుటిని లేక ఓమ్‌ను ఇష్టపడమని సంతులు చెప్పలేదు. ఈ ఓం ప్రపంచంలోనూ, ప్రపంచాన్ని దాటి వెళ్ళడానికి నీకు తోడుగా ఉంటుంది. ప్రతి మంత్రానికీ ముందుగా శాస్త్రాలలో ఓం శబ్దము వస్తుంది. ఎందుకంటే వేదజ్ఞానం కేవలం ఆత్మికజ్ఞానమే కాదు. ఈ వేదాలలో ప్రపంచమంతా నిండి ఉంది. వేదం నీ మేధస్సులో ఉంటుంది. కేవలం మంత్రం పేరు వేదం కాదు.

గురు సే భేద్ పాయ్ చల్ ఆగే । సురత్ ప్రేమ కే రస్ మే పాగే ॥

త్రికుటి తరువాత ప్రేమ మార్గం ఉంది. సర్వాధార సర్వేశ్వరునితో ప్రేమ, శాంతితో ప్రేమ సుఖదుఃఖాలనుండి విముక్తి పొందాలనే ప్రబలమైన కోరిక పేరే ప్రేమ. సుఖదుఃఖాల నుండి విముక్తి పొందాలనే కోరిక గలవారు ప్రేమించారనవచ్చు.

సున్న్ శిఖర్ చఢ ధ్యాన్ లగావే । యహాఁ ద్వైత్ పద్ రూప్ దిఖావే॥

నీవు రూపు ఏర్పర్చుకున్నావు. దానితో గాఢమైన ప్రేమ ఏర్పడింది. అప్పుడన్నీ సమాప్తమయ్యాయి. రెండు ఉండిపోయాయి. ఇదే విధంగా మనిషి తన ఇష్టుని ప్రేమించినపుడు, ప్రేమలో నిమగ్నమై లయం చెందినప్పుడు దశమ ద్వారం వస్తుంది. ఈ దశమద్వారం తర్వాత పూర్ణ సద్గురువు లభించనంతవరకు ద్వైత అద్వైతాల్లోకి రావటం పోవటం ఉంటుంది. ఒకటినుండి అనేకం, అనేకం నుండి ఒకటి అవుతూ ఉంటుంది. బీజం నుండి వృక్షం, వృక్షం నుండి బీజం పుడుతూ ఉంటుంది. దశమద్వారం తరువాత సద్గురువు లభించకుంటే, సద్గురువు బోధచేయకుంటే ఎవరూ తీరానికి చేరుకోజాలరు. ముందుకు సాగజాలరు. కనుక సంత్ మతంలో గురువు మహిమ అధికం. గురువు వలన సంశయాలు, భ్రమలూ తొలగిపోతాయి.

నానక్ కే సంశయ మిటే, సతగురు మిలే కబీర్ ॥

దాతా దయాల్ మహర్షి శివ్‌వ్రత్‌లాల్‌జీ మహారాజ్ నా పేరిట పుస్తకం రాశారు. కానీ నేను ద్వైతం నుండి బయటపడలేకపోయేవాడిని. ఈ ద్వైతం నుండి వెలికి తీయడానికి ఆయన ఓ ఆట ఆడాడు. పరమాత్మ నా కోసం దాతాదయాల్ రూపంలో వచ్చాడని నా విశ్వాసం. నా లోపల ఆయన రూపం సాక్షాత్కరించేది. సందేహాల్ని తొలగించడానికి ఆయన నాకు గురు పదవి నిచ్చాడు. నా రూపం కొందరి అంతరంలో ప్రకటమై ఔషధాలను చెబుతుంది. వారి సురత్‌ను అధిరోహింప చేస్తుంది. చనిపోయేటప్పుడు వెంట తీసుకువెళ్తుంది. కానీ అలా వెళ్ళింది నేను కాదు కనుక నా అంతరాన ప్రగటమైన దాతా దయాల్‌జీ కూడా బయటినుండి వచ్చేవాడు కాదని నమ్మడానికి వివశుడనయ్యాను. నమ్మక తప్పలేదు. అది నా మనసు రూపమే! ఈ అజ్ఞానపు చక్రంలోకే సమస్త ప్రపంచం వచ్చింది. రామ ఉపాసకులు, గురు ఉపాసకులు అందరూ ఈ మనసు చక్రంలో ఉన్నారు. ఆయనంటారు.

ఆస్ ఆస్ సబ జీవ బంధే, ఆస్ జమ్ కీ ఫాంసీ ।
ఆస్ లే నిరాశ బనే, చిత్ సే ఉదాస్ బనే ॥

దుబిధి సాంస్ సాంస్ బనే, జగ కరాయీ హాఁసీ ।
కోయీ చాహే ధన్ కా దాన్, దోయీ మాంగే మన్ కా మాన్ ॥

కోయీ జ్ఞాన్, కోయీ ధ్యాన్, అపనా రూప నాసీ ।
బంధన్ ఫంస్ ముక్తి మాంగే, జోగ జతన్ ముక్తి మాంగే ॥

భక్తి సిద్ధి శక్తి మాంగే పరమ తత్వ వాసీ ।
కోయీ భజే త్రిపురారి, కోయి కృష్ణ సే ప్యార్ ॥

కోయీ బుద్ధ్ కా విహార్, బసే పురీ కాశీ ।
లఖే న హీ అపనా రూప్, పడే భవ ద్వంద కూప్ ॥

సో నహీఁ ప్రజా న భూప్, మాయా విశ్వాసీ ।
ఖోల్ కహూఁ మానే నాహిఁ, ఝగడా కరే గహ కే బాఁహి ।
నహీఁ లే గురు పద కీ ఛాహ, మీన్ జల్ మే ప్యాసీ ॥

రాధాస్వామీ నిజ స్వరూప, అద్భుత ఆచరజ అనూప ।
గోతా మార్ తన్ కే కూప్, హోజా సుఖ రాశీ ॥

అంతరంలో ప్రగటమయ్యే రూపం మాయా అనే విశ్వాసం నాకు కలగలేదు. కనుక ఈ భ్రమను దూరం చేయడానికి నన్ను గురువును చేశారు. నేను గురువును కాను. గురువు కావాలనీ లేదు. ఇదంతా దాతాదయాల్ ఓ ఆట ఆడించాడంతే!

గురుతో మాన్ ప్రతిష్ఠా చాహే, చేలా స్వారథ్ సంగ్ బంధా ।

ఘయీ! నిజం చెబుతాను. నీవొచ్చావు. నీవు ఓ పేదపిల్ల పెళ్ళి కోసం 500 రూపాయలను ఇచ్చావు. ఎందుకంటే ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఆమె పెళ్ళి చేయలేని స్థితిలో ఉన్నారు. నీకు సత్యమైన విషయం చెప్పకపోవటం సముచితం కాదు. చెప్పాక నా ఆత్మపై ఎలాంటి భారమూ ఉండదు. ఈ దానాలు, ధర్మాలు, పుణ్యాలు ఈ మాయాచక్రంలో ఏదో ఒక మేలు కోసం ఏర్పడ్డాయి. తప్పక దానం చేయాలి. చాలా మంది కర్మములు, ధర్మములు, పరోపకారములు బుద్ధిగతమయ్యాయని తర్కం చేస్తుంటారు. ఇది తప్పు. అంత్య సమయంలో ఆ జ్ఞానం ఉండకపోతే ఏమవుతుందనేది వారికేం

తెలుసు? ఏమైనా ఎవరికైనా ఇచ్చి ఉంటే, పరోపకారం చేసి ఉంటే తరువాతి జన్మలో పనికి వస్తుంది. లేకుంటే చాకలివాడి కుక్క అటు ఇంటికి చెందదు. ఇటు రేవుకు చెందదు.

సున్న్ శిఖర్ చఢ్ ధ్యాన్ లగ్వావే। యహాఁ ద్వైత్ పద రూప దిఖావే ॥
ధ్యాతా ధ్యేయ అవుర్ జ్ఞానీ జ్ఞాతా । సున్న్ మే ద్వైత్ భావ రహే మాతా॥
కింగరీ సారంగీ కీ ధ్వని । దోయ్ ధార్ హుయీ ముర్ఝ సే సున్ ॥
పురుష ప్రకృతి కా స్థాన్, లీలా రచా విచార్ మహాన్ ॥
యహ సవికల్ప సమాధి కా, ధామ్ హై మేరే ఫకీర్ ॥
యోగీ యోగ్ కే సిద్ధి సే, దేహ కీ భూలే పీర్ ।
మహాసున్న్ తిస్ పరే రహాయీ । బ్రహ్మరేంద్ర కీ చౌకీ భాయీ ॥
ఘోర్ అంధేరా ఛాయా జహాఁ । గురు బల్ లే సురత్ చలీ వహాఁ॥
ప్రగటా సూర్ విచిత్ర అపారా । ఉజ్వల్ విమల్ అమల అతి ప్యారా
మాన్ సరోవర్ కర్ స్నానా । జాయ్ లగాయా గురు కా ధ్యానా ॥
లగీ సమాధి అఖండ్ అనూప్, నహీఁ వహాఁ ప్రజా నహీఁ వహాఁ భూప్॥
నిర్వికల్ప పద తెహిఁ నిరఖ, యహ అద్వైత్ కా ధామ్।
సాధి తాహి తూ సురత్ సే, లే లే గురు కా నామ్ ॥
కసరత్ అసనీస్ అవుర్ వహదత్, తీనోఁ కా అతి భేద్ హై అద్భుత్।
యోగీ జ్ఞానీ ఋషి ముని భాయీ, ఇన్ తీనోఁ మే రహే లుభాయీ॥
సత్ చిత్ ఆనంద్ మే ఠహరాయీ, దేహ బుద్ధి సురత్ మే భరమాయీ॥
సత్ హై దేహ యోగీ కా యోగ్, చిత్ హై మన్ జ్ఞానీ కా సోగ్ ।
ఆనంద బ్రహ్మ సురత్ కీ లీలా, మాయా కాల్ నే ఇన్‌కో కీలా ॥
తీనోఁ తీనోఁమే ఫంసే, సతగురు మిలా న కోయ్ ।
యహ సబ భర్మే ఆప్ మే, గయే బరమ్ మే ఖోయ్ ॥

దాతా దయాల్ మహర్షి శివవ్రత్‌లాల్‌జీ మహారాజ్ కూడా రాశాడు. కబీర్ కూడా చెప్పాడు. సచ్చిదానందమును సమస్త ప్రపంచం అంగీకరిస్తుంది. సోహంగదశ వరకు అందరూ మరిచి పోయారని పొరబడుతున్నారని వీరు

అంటారు. కానీ నేను అన్వేషణ జరిపాను. ఆ సచ్చిదానందముతో ప్రేమ పెంచుకున్నాను. నిజానికి ముందుగా నేను గురువు మాటపైన విశ్వాసం పెంచుకోవాలి. కానీ నేను స్వయంగా చూడనిదే నమ్మని శిష్యుడిని. దాతా ఒకసారన్నారు.

జబ తక్ దేఖో న అపనే నైనా । తబ్ తక్ మానో న గురు కే బైనా॥

నా జీవితం ఈ అన్వేషణలో గడిచింది. అంతిమ స్థితిపై నిలువ జాలను. కానీ నేను నిజమును విశ్వసిస్తాను. శారీరిక స్పృహ, లీల సత్. చిత్-మానసిక జగత్తుయొక్క లీల; ఆనందం-ఆత్మిక ఆనందం, సంతోషం. ఈ మూడే సత్-చిత్-ఆనందములు.

ఇది అసంపూర్ణంగా ఉండడానికి మొదటి ప్రమాణం ఈ స్థితి శరీరం ఉన్నంత వరకు ఉంది. దేహధారివి కాకుంటే నీలో సత్ చిత్ ఆనందం ఎలా వస్తుంది? ఎలా రాగలదు? శారీరక జీవనం లేకుంటే సచ్చిదానందం ఎక్కడుంది? ఈ శారీరక జీవనం ఎల్లవేళలా లేదు. నేను మొదట్లో ఎక్కడున్నాను? చనిపోయాక ఎక్కడికి వెళ్తాను? మూడు శరీరాలలో ఏ ఒక్క శరీరమైనా మనతో వుంటే, మనం ఈ శరీరంలో ఉంటూ ఈ తథ్యాన్ని అనుభవంలోకి తెచ్చుకోకుంటే మన శరీరం, శారీరక, మానసిక, ఆత్మిక శరీరాలను స్వీకరించక ముందున్న స్థితిలో శరీరాన్ని విడిచినపుడు అనగా మరణించినపుడు మనం ఈ మూడు శరీరాలలో ఏదో ఒక దానిలో ప్రవేశిస్తాం. అంత్ మతా సోగతా! శరీరం విడిచే ముందు మనకు ఒకవేళ శరీరమును గురించిన ధ్యానం జ్ఞానం ఉంటే స్థూల శరీరాన్ని స్వీకరిస్తాం. అంత్య సమయంలో మానసిక విచారాలను గురించి జ్ఞాపకం ఉంటే మానసిక శరీరం, ఆనందాన్ని గురించిన ఆలోచన ఉంటే ఆనంద శరీరం లభిస్తుంది. శరీరమును ధరించకముందున్న స్థితిలోకి మనం వెళ్ళజాలము. ఇదొక జిజ్ఞాస ఉండేది. నన్ను నేను చూడడానికి! ఇప్పటికీ ఉంది. చనిపోయాక నేనెక్కడికి వెళ్ళానో చెప్పాలనే సంకల్పం ఇప్పటికీ నాకుంది.

ఈ ఉత్కంఠ ఎందుకుంది? ప్రతి ఒక కోరికకు కారణం ఉంటుంది. ఈ శరీరాన్ని ధారణ చేయకముందు నేనున్న చోటికి వెళ్ళాలని కోరుకుంటుంటాను. ప్రయత్నిస్తుంటాను. దేహంలో, మనసు స్థితిలో, ఆనందస్థితిలోకి రాలేకుంటే మరి మొదట్లో ఎక్కడున్నాను?

మొదటి స్థితిని ధారణ చేయటం వలన పూర్ణిమ మరియు అమావాస్య

స్థితిలోకి రాకుంటే ముందుకు ఎలా వెళ్ళగలం? సహస్రదళ కమలం నుండి భఁవర్‌గుఫా వరకు జ్ఞానం, తెలివి ఉంటే దీని ఆనందాన్ని సత్ చిత్ ఆనందస్థితిని ప్రాప్తించుకోవటం పూర్ణిమ. సత్‌చిత్ ఆనందస్థితి మన అంతర స్వరూపంలో ఉన్నప్పుడు మనం శీతలముగా ఉంటాం. మన వృత్తులు చైతన్యవంతం, జ్ఞానవంతం అవుతాయి. మనం ఆ జ్ఞానం, చేతనత్వముల ఆనందం పొందుతాం. ఇదీ పూర్ణిమ.

**అమావాస్య:-** వైరాగ్యం పొందినవారు సత్ చిత్ ఆనందముల లీలను మరచిపోతారు. అదంటే వారికి వైరాగ్యం కలుగుతుంది. శరీరం, చిత్తం, మనసుల లీలను విడిచిపెడతారు. త్యాగం చేస్తారు. ఇక కేవలం తన ఆనంద స్థితిలోకి వెళ్తారు. ఇప్పుడవి రెండు మార్గాలవుతున్నాయి. ఒకటి రాగ మార్గం. రెండవది త్యాగమార్గం. సన్యాసుల మార్గం త్యాగమార్గం. గృహస్థుల మార్గం రాగమార్గం. ఆ దారిలోన నడుస్తూ మనిషి ఆత్మానందంలో స్థిరపడతాడు. ఇక ముందుకు సంత్ పంథ వస్తుంది. పంథ అనగా మార్గం. ఇది ఉన్నతి మార్గం. ఈ ఉన్నతి మార్గం, సంత్ పంథ ఎవరి కోసం? ఎక్కడి నుండి మనం వచ్చామో అక్కడికి తిరిగి వెళ్లాలనుకునేవారు, నా వలె ఆ స్థితికి సత్యస్థానానికి చేరుకోవాలనుకునే కోరిక కల వారి కోసమే ఈ పంథ అందరికీ కాదు. ఆ స్థితి, స్థానం కావాలనీ, అక్కడికి వెళ్ళాలనీ ఎవరు కోరుకుంటారు? మీమీ ఆత్మలను అడగండి. ఈ గార్డుగారు కూర్చున్నారు. తన ప్రాపంచిక కోరికలు నెరవేరాలని ఈయన నన్ను తన ఇంటికి తీసుకువెళ్తారు. ప్రాపంచికులు తమ కోరికల కారణంగా సంతుల వెనుక తిరుగుతారు. ఇది త్యాగశీలుర మార్గం. త్యాగం చేయగలిగిన వారికోసమే ఈ మార్గం.

**తీనోఁ తీనోఁ మే ఫఁసే, సతగురు మిలా న కోయ్ ।**

మీరంతా మీ మీ ఆత్మానందంలో మిమ్మల్ని మీరు మరిచిపోయారని దాతాదయాల్ ఎంతో సాహసంతో చెప్పాడు. స్థూలశరీరం, సూక్ష్మశరీరం, కారణశరీరంలో ఏదో ఒక శరీరంలో నీవు ఉన్నంతవరకు ఆత్మానందం ఉంటుంది.

ఈ ధర్మ, పంథ, సంప్రదాయవాదులు సత్ చిత్ ఆనందములను దాటి అవతలికి వెళ్ళలేదు. వీళ్ళదేం దోషం? నాకు అన్నీ తెలుసు. నేను కూడా వచ్చి చిక్కుకుంటాను. కానీ బయటపడడానికి ప్రయత్నిస్తాను. బయటపడతానా

– లేదా అనే అంశం నా చేతిలో లేదు. కానీ నాకు మార్గం దొరికింది. ఈ దారి తెలిసిన సద్గురువు లభించాడు. జ్ఞానం ఇచ్చాడు. – నేనెవరి అంతరంలోకీ వెళ్ళి సాక్షాత్కరించలేదు అనే వాస్తవమే నేను బయటపడడానికి కారణమైంది.

సత్ చిత్ ఆనందముల ఆటను ఇష్టుని రూప సహాయంతో పూర్తిచేశాను. ఆ ఇష్టుని రూపమును వదలనంత వరకు, త్యజించనంత వరకు ముందుకు వెళ్ళజాలను. స్మరణ ధ్యానములే ఇష్టం, లక్ష్యం కావాలి. నీవు స్మరణ చేసేటప్పుడు వృత్తి ఏకాగ్రమవుతుంది. నీకు ఆనందం లభిస్తుంది. ధ్యానంలో వృత్తులు ఆరూఢమైతే ఆనందం లభిస్తుంది. నీ మనసు రూపంలో నీవు నిలిచి ఆనందమగ్నమవుతావు. ఆ ఇష్టుని స్వరూపం తొలగదు. ఈ సత్‌చిత్ ఆనందస్థితుల నుండి, వాటి ఆట నుండి బయటపడ గలిగే సురతే ఉండదు. ఎందుకంటే స్మరణ, ధ్యానం, ఇష్టుని కారణంగానే నీవు ఈ శరీరంలో ఉంటూ ఆనందాన్ని పొందావు. సిద్ధిశక్తిని పొందావు. వివేకానందాలను పొందావు. మనానందాన్ని పొందావు. ఇది నీకు ఇష్టునిగా, లక్ష్యంగా ఉన్నంతవరకు, అంతరంలోని అసలు వస్తువు సత్‌చిత్ ఆనందం లేదా శారీరక మానసిక ఆత్మికానందముల నుండి బయటపడజాలదు.

జాగ్రత స్వప్న సుషుప్తీ తీన్ । సృష్టి స్థితి ప్రళయ చీన్హ ॥

జాగ్రత, స్వప్న, సుషుప్తి; ఉత్పత్తి, స్థితి, ప్రళయం ఈ మూడు స్థితులూ సచ్చిదానందములే. నాకు 1921లో దాతాదయాల్‌జీ మహారాజ్ నా పేరిట శబ్దం రాసి సంస్కార మిచ్చినట్లే నేను కాన్పూర్‌వాసి ఘయీకి సంస్కారాలిచ్చి వెళ్లాను. ఆయన ఆ సంస్కారాలు నాకే ఎందుకిచ్చాడు? నా అసలు గృహానికి వెళ్ళాలనే ప్రబలమైన నా ఇచ్ఛ నా లక్ష్యం కారణంగా ఆనాడు ఆయన ఇచ్చిన సంస్కారాలు కొన్ని సంవత్సరాల తరువాత ఇప్పుడు అద్భుతమైన ఫలితాల నిస్తున్నాయి. అలాగే ఘయీ గానీ, మీరు గానీ భావనామయమైన నా సత్సంగంలోకి వస్తే నా ఈ వచనాలే నామదానంలా పనిచేస్తాయి. పూర్వజన్మల సంస్కారాలుంటే సమయానుసారం అవి పనిచేస్తాయి.

సంత్ డారియా( బీజ్ జా ఘట్ ధరనీ జీవ కే ।
కో సమరథ్ జోజార్ సకే ఇస్ బీజ్ కో ॥

కొంత కాలం తరువాత ఈ బీజం అంకురిస్తుంది. ఈ జన్మలో కూడా ఎవరైనా నిజస్థానానికి చేరుకోకుంటే ఈ సంస్కారం అనావిష్కృత మస్తిష్కం

(సబ్-కాన్షియస్ మైండ్)లో ఉంటుంది. మరోజన్మ నెత్తినప్పుడు ఇది అంకురిస్తుంది. ఓ పిల్లవాడు పుడతాడు. ఒకడు భక్తివైపు, మరొకరు దొంగతనంవైపు, వేరొకరు వైరాగ్యం వైపు, ఇంకొకరు మరోవైపు వెళ్తారు. ఎందుకలా వెళ్తుంటారు? ఎందుకంటే వారి గతజన్మ సంస్కారాలు అతని అనావిష్కృత మస్తిష్కం (సబ్-కాన్షియస్ మైండ్) లో ఉంటాయి. తరువాత అవి సమయానుకూలంగా మేల్కొంటాయి.

**కారణ సూక్ష్మ స్థూల జాన్ । జీవ ఈశ అవుర్ బ్రహ్మ పహచాన్ ॥**

దాతాదయాల్ మహర్షి శివవ్రత్‌లాల్‌జీ మహారాజ్ ఈ శబ్దంలో అంటున్నారు. కారణ, సూక్ష్మ, స్థూల శబ్దములనే మూడు శరీరాలున్నాయి. వీటిని అర్థం చేసుకో. కానీ నాకు ఇది అర్థమయ్యేది కాదు. ఈ గురు పదవిలోకి రావటం వలన సూక్ష్మ, కారణ శరీరాల ఈ జ్ఞానం లభించింది. ఇది మీ సత్సంగీయుల నుండే లభించింది. కేవలం ఒకే వాస్తవం వలన- నేను ఏ సత్సంగీయునిలోనూ దర్శన మివ్వననే ఒకే ఒక్క వాస్తవం వలన నాకు జ్ఞానోదయమైంది. "బాబాజీ! నీవు నా లోపల కనిపించి సహాయం చేశావు" అని చెబుతారు. అలా సహాయం చేసింది నేను కాదు కనుక ఆ జ్ఞానం కారణ, సూక్ష్మ జ్ఞానముల నిచ్చింది. ఘయీ! భారతదేశంలో ఈ రహస్యాన్ని బహిరంగంగా ఇలా వ్యక్తం చేసిన తొలి వ్యక్తిని నేనే! ఇలా చెప్పి పొరపాటు చేశానేమో కూడా! ఎందుకంటే పూర్ణిమ స్థితి సంపూర్ణంగా రాదు అనగా మనిషి సత్ చిత్ ఆనందముల ఆటను పూర్తిగా ఆడుకోనంతవరకు ముందరి శ్రేణులలోకి వెళ్ళజాలడు. ఈ రహస్యాన్ని విప్పటం వలన సత్‌చిత్ ఆనందముల ఆటను మరో వ్యక్తి ఆడుకొని పూర్ణ ఆనందం పొందజాలడు. నేను స్పష్టం చేయటం వలన ఇలాంటివి జరుగుతాయి. మనం చదరంగం ఆడతాం. గెలుపు ఓటములు ఏమీ వద్దని అనుకుంటే ఆటలోని ఆనందం పొందలేం. బాగ్దాద్ నగరంలో ఉండగా నేను ఎప్పుడైనా చదరంగం ఆడేవాడిని. ఓడిపోయే సూచనలు కనిపించగానే ఆట త్వరగా ముగిసేలా పావులను కదిలించేవాణ్ణి. నా శిక్షణలో బోధనలో లోపాలు కూడా ఉన్నాయి. కానీ నేను ఈ లోపాలను అంతగా లెక్కించను. ఎందుకంటే అవి ప్రస్తుత గురుయిజం వలన జరుగుతున్నంత నేరం కాదు గనుక. జీవులను అజ్ఞానంలో వుంచి దోచుకుంటున్నారు. ప్రతి వారికీ వారివారి స్మరణ, ధ్యానములో ఏకాగ్రత వలననే ఏదైనా లభిస్తుంది. కానీ మేం గురువులం జీవుల అజ్ఞానం

నుండి అనుచితమైన లాభాన్ని పొంది వారికి నష్టం కలుగచేస్తాం. ఈ ఘయీ బ్యాస్‌లో గంపలు మోసేవాడు. ఇతడు తన భావనలోనే ఉండి ఆనందం పొందేవాడు. కానీ యశస్సు మరొకరికి లభించేది. కనుక నేనీ రహస్యం బహిర్గతం చేశాను. నీ ఇష్టుడున్నాడు. ఆయన నీ అంతరాన ఉన్నాడనుకుని ఆనందాన్ని పొందు. పూర్ణిమను చేసుకో. సాధన నీవే చేయవలసి ఉంది. నీవు ఇష్టుణ్ణి భావించుకుని చేసిన స్మరణ వలన ఆనందాన్ని పొందావు. ఆయన బయట ఉన్నాడనుకోకు.

తురియాతీత్ కా భేద్ న జానా। తురియా తీత్ కా మిలా న జ్ఞానా॥

తురియాతీతమంటే ఏమిటి? మాయాతీతుడు కావటం అంటే మాయకు అతీతుడు కావటం, మాయా రహితుడు కావటం; తురియాతీతుడు-తురియా రహితుడు కావటం అంటే ఏమిటి? మనసు యొక్క సంపూర్ణ వృత్తులు ఏకాగ్రమైనప్పుడు ప్రాప్తించిన ఆనందం తురియా. మనిషి ఆ ఆనందాన్ని త్యాగం చేయనంతవరకు ముందుకు వెళ్ళజాలడు.

కైసే ఖోల్ ఖోల్ సమఝావూఁ । మిథ్యా వాద్ కో కిహి విధి గావూఁ ॥

దాతా దయాల్ కూడా రహస్యాన్ని విప్పాడు. నేను విప్పిచెప్పిన పద్ధతిలో సాధారణ బుద్ధిగలవారు సైతం అర్థం చేసుకోగలుగుతారు.

దేహ సత్ అవుర్ కర్మ హై, మన్ చిత్ హీ హై జ్ఞాన్ ।
సురత్ ఆనంద కా రూప్ హై, యహ చిత్ సే లే మాన్ ॥

సత్ చిత్ ఆనందములు ఏమిటి? ఆలోచించండి. శారీరక చిత్తవృత్తి ఏకాగ్రమైనప్పుడు అది సత్. మానసిక చిత్తవృత్తి ఏకాగ్రమైన దాని పేరు చిత్. ప్రకాశం ఏకత్రితం అయినప్పుడు ఆనందం.

యహాఁ తక్ సబ్ కీ గమ్ హై భాయీ। ఆగే కీ కోయి ఖబర్ న పాయీ॥

దీనిని దాటి ఇంకా ముందుకు ఎవరూ వెళ్ళలేదు.

సున్ సతగురు కా తూ ఉపదేశా । ఆగే ధామ్ మే కర్ ప్రవేశా ॥

మనం ప్రవేశించే ఆ ముందర ధామంలో ఏముంది? అది శబ్దప్రకాశాల మండలం. దేహం, మనసు, ఆత్మ ఏవీ లేని స్థానం అది.

భఁవర్ గుఫా కీ ఖిడ్‌కీ ఖోల్ । వహాఁ పర్ సున్ బంసీ కీ బోల్ ॥

నీ సురత్ మనసును విడిచి ఒంటరిదవుతుంది. దానికి ముందుకు వెళ్తుంది. దానినే భఁవర్‌గుఫా కిటికీని తెరవటం అంటారు. బయటపడే మార్గం అదే.

ఈ కాలం, మాయల రహస్యం గురుపదవి లోకి రాకముందు దొరకలేదు. ఇప్పుడు లభించింది. నేను ఉపన్యాసమిచ్చేప్పుడు నా ప్రవచనం విజ్ఞానమయం కావటం వలన శ్రోతలు ఆసక్తి చూపుతారు. అలా చేయటం మాయా కాలముల రహస్యం తెలుసుకోవటమే! మనిషి ప్రసన్నుడై ఆసక్తి చూపితే కాలం మాయల రహస్యం తెలుసుకోవటం ప్రారంభిస్తాడు.

సచ్చీ తురియా యహాఁ హై, తురియాతీత్ పరఖ్ ।
దోనోఁ కీ గమ్ గుఫా మే, మన్ మే అపనే నిరఖ్ ॥

* * *

ధన్య ధన్య గురు పరమ సనేహీ, ధన్య దీన హితకారీ ।
ధన్య కృపాల సహజ దయాలా భవ, భయ మేటన్ హారీ ॥

లీలా అగమ అపార అమాయా, అద్భుత క్యా కోయి జానే ।
ఋషి ముని యోగీ పార్ న పావే, జ్ఞానీ నహిఁ పహచానే ॥

అగుణ సగుణ కే మధ్య బిరాజే, నహిఁ బ్రహ్మ నహిఁ మాయా ।
రూప అరూప కే వరే పరే తుమ్, నహిఁ ప్రకాశ్ నహిఁ ఛాయా ॥

సబ్ మే వ్యాప్త తుమారీ సత్తా, సత్త్ అసత్ సే పారా ।
మన్ వాణీ కీ గమ్ నహిఁ తుమ్ మే, సబ మే సబ్ సే న్యారా ॥

క్యా కహో కరూఁ తుమారీ స్తుతి, అజర అమర అవినాశీ ।
నిరాలంబ సబ్ కే ఆధారా, చేతన్ ఘన్ సుఖ రాశీ ॥

గోగోచర్ జహాఁ లగ్ మన్ జాయీ, సో నహిఁ దేశ్ తుమారా ।
మాయా కాల్ కే పరే ఠికానా, క్యా కోయి వరనే పారా ॥

తత్వ అతత్వ అసార సార్ నహిఁ శబ్ద సురత్ నహిఁ కోయీ ।
సంత్ కహఁ తుమ్ శబ్ద రూప హో, అవుర్ అశబ్ద గతి సోయీ ॥

ఊంచీ దృష్టి కరే జో ప్రాణ్, సార్ భేద్ కుఛ్ పావే ।
భేద్ పాయే శరణాగత ఆవే, ఆవాగమన్ మిటావే ॥

దయా కరో కరుణాచిత్ లావో, దో మోహె భక్తి వివేకా ।
రాధాస్వామి చరణ, శరణ బలిహారీ రహూఁ శబ్ద మిల్ ఏకా ॥

ఈ శబ్దం చదవబడింది.

దాతాదయాల్ గారి మనోహరరూపం ఎదుటకు వస్తున్నది. నేను చిన్న వయసు నుండే ఈ మనసు చక్రంలోకి వచ్చాను. అశాంతిగా ఉండే వాడిని. ఎన్నో సంవత్సరాలు ఏడుస్తూ గడిపాను. ఓసారి 24గంటలపాటు ఆపకుండా ఏడ్చాను. దాతా దయాలుని రూపం ఎదుట సాక్షాత్కరించింది. ఎందుకంటే ఆ భగవంతుడిని కలుసుకోవాలనే తపన నాలో ఉండేది. నా భావాలు ఈ దృశ్యం కనిపించేటందుకు కారణమయ్యాయి. నేడు ఆయన దయ వలన భగవంతుని రూపమును గుర్తించాను. గుర్తించటం ఎలాగో, నేనెలా గుర్తించానో, ఆ గుర్తులన్నీ ఈ శబ్దంలో రాశారు. మనిషి ఈ శబ్దంలోని ఒక్కొక్క పంక్తిని శ్రద్ధగా, ఏకాగ్రతతో వింటే, ఆలోచిస్తే క్రియాత్మక రూపంలో కాకున్నా బౌద్ధికరూపంలోనైనా ఆ భగవంతుని రూపం అనుభవం కాగలుగుతుంది. అది ఎలా గుర్తింపు కొచ్చింది? సురత్ శబ్దయోగ శిక్షణ, బోధన వలన. ఈసురత్ శబ్దయోగంపై నేను రెండు రోజులుగా నా అనుభవాలను చెబుతున్నాను. కింది శబ్దంలో రాశాడు.

సున ఫకీర్ తోహి భేద్ బతావూఁ । శబ్ద యోగ ఖుల్‌కర్ జతలావూఁ ॥
సహసకఁవల్ దల్ హై అనేక్ । ఇస్ పద్ మే నహీఁ సూఝే ఏక్ ॥

మనిషి ఆత్మ పూర్ణమై ఉందని సమస్త మత సంప్రదాయాలు చెబుతున్నాయి. ఇందులో మొదట నాకు ఈ రహస్యం ఏమిటో తెలియలేదు. వివేకంతో గురుభక్తిని చేయమని దాతా దయాల్ రాసిన మొదటి శబ్దములో చెప్పబడింది.

దయా కరో కరుణా చిత్ లావో, బఖ్శో భక్తి వివేకా ।
రాధాస్వామి చరణ శరణ బలిహారీ, రహూఁ శబ్ద మిల్ ఏకా ॥

భక్తి కలిగిన వాడినే అయినా నాకు ఈ వివేకం లభించలేదు. దాతాదయాల్‌ను అమితంగా ప్రేమించాను. కానీ వివేకం లభించలేదు. ఈ వివేకం ఇవ్వడానికే నాకు ఈ గురు పదవిని ఇచ్చాడాయన. ఇపుడు ఈ సత్సంగీయుల అనుభవాలు నాకు వివేకాన్ని ఇచ్చాయి. నేనెవరి లోపలికీ వెళ్ళలేదు. మరణించేటపుడు తీసుకువెళ్ళను. స్వప్నంలో, సమాధిలో ఎవరి

అంతరంలోనూ దర్శనం ఇవ్వను. మరి ఇవన్నీ ఎవరు చేస్తున్నారు? వంటి అంశాల వలన నాకు వివేకం కలిగింది. ఇవన్నీ చేయించేది మనిషి ఆత్మయేనని రుజువై పోయింది. మన విచారాలు, భావాలు, విశ్వాసాలు, సంస్కారాల కారణంగా మన లోపల ప్రభావాలు ఉత్పన్నమవుతాయి. ఈ జ్ఞానం కలిగిన తరువాత మనిషి ఆత్మ అన్నీ తానేనని తెలుసుకుని తనలోనే నిలిచిపోతుంది. మనిషి ఆనందంలోకి వస్తాడు. అనగా ఆనందమును అనుభవిస్తాడు. మనం ఈ స్థితిని ప్రాప్తించుకుంటే ఇక దీనికంటే ముందుకు వెళ్ళడానికి వివశులమవుతుంటాం. ఎందుకంటే ఈ స్థితిలో ఉంటూ ఆత్మ అన్నీ చేయడానికి తన జీవనమును ఇచ్ఛానుసారం మార్చుకునే జ్ఞానమును కలిగి ఉంటుంది. అది ఆ జ్ఞానం ఆధారంపై తన ప్రపంచమును ఏర్పాటు చేస్తూ ఉంటుంది. ఉన్నదంతా నా ఆత్మయేననీ, అంతా నేనే చేస్తాననీ, నేనే నా సృష్టిని రూపొందించేవాడినని, ఇది నాశనం కాదని మనిషికి జ్ఞానం ఉన్నంత వరకు దాని ఉత్పత్తి, ప్రళయం, స్థితుల లీల సమాప్తం కాదు. నేనే సూర్యుణ్ణి, నేనే చంద్రుణ్ణి, నేనే సమస్త సృష్టిలో సేవకుణ్ణి అని చాలా మంది వేదాంతులు భ్రమలలోకి వస్తుంటారు. వారి మేధస్సు ఇలా రూపుదిద్దుకుంటుంది. అదివారి మేధస్సు చేసిన కల్పనని నా అనుభవం రుజువు చేసింది. ఒకవేళ నేను ఆ వస్తువునే అయితే మరి ప్రపంచమును ఎందుకు మార్చజాలను? ఒకవేళ నేను సూర్యుడను, చంద్రుడను, బ్రహ్మను, ఆత్మను అయితే ప్రపంచాన్ని మార్చగలనా? లేక ఇతర మహాత్ములెవరైనా మార్చే సామర్థ్యమును కలిగి ఉన్నారా? ఏ వేదాంతులైనా, మరెవరైనా ఇలాంటి ఆలోచనలు, అభిప్రాయాలు కలిగి ఉంటే వారు భయంకర రోగాలతో మరణిస్తారు. నేనే అన్నీ అయి ఉన్నాను అన్న జ్ఞానం సమాప్తం కానంతవరకు వారి రాకపోకలు, జననమరణాలు, జీవనపు పెనుగులాటలు సమసిపోవు.

పైన చేసిన వర్ణన - అనుభవం వలన నా రాకపోకలు సమాప్తం కాలేదు. ఎందుకంటే మన మనసులో ఆత్మ సర్వసామర్థ్యం కలిగి ఉన్నదన్న భ్రమ, అహంభావం వచ్చింది. అది చక్రం లోకి తెస్తుంటుంది. కనుక దాతాదయాల్ అన్నారు.

చల్ ఆగే కో మర్ద్ ఫకీర్ । సత్‌పద్ సతగురు పద్ లే ధీర్ ॥

"ఫకీర్! ముందుకు పద! సత్ పదంలోకి వెళ్ళు. సద్గురు పదవిని ధైర్యంగా ప్రాప్తించుకో. ధైర్యవంతుడవై ఆ స్థితిలోకి ప్రవేశించు".... ఆ స్థితి

ఏమిటి? ఆత్మకు ఆత్మత్వం గురించిన జ్ఞానం అక్కడ ఉండదు. భవర్‌గుఫా వరకు లేదా సోహంగం వరకు ఆత్మత్వం ఉంది. దానికంటే ముందుకు వెళ్లడానికి కేవలం శబ్దమార్గం ఒక్కటే ఉంది. శబ్దం వెంట రూపం ఉన్నంతవరకు ఆత్మపదం సమాప్తం కాజాలదు. సత్‌పదందాకా తనను ఏదైనా రూపం వచ్చి తీసుకుపోతుందని అనుకునే వారు ముందుకు పోజాలరు. ఎందుకంటే గురువుదో దేవీ దేవతదో రూపం ఏర్పడినప్పుడు ఆత్మతో ఉన్న కారణశరీర మనసు వలన ఆ రూపం ఏర్పడుతుంది. దీనికి రుజువు నాకు లభించింది. అలీగఢ్‌కు చెందిన శ్రీ గోపీలాల్ కృషక్ నా ప్రకాశమయ రూపం తనను పై స్థానంలోకి తీసుకువెళ్ళిందన్నారు. కానీ ఈ విషయమే నాకు తెలియదు. నా రూపం ఆయన ఏర్పరుచుకున్నాడు. అది ఆయనకు సహాయం చేసింది. అది నేనే అయితే ఈ వ్యక్తి నన్ను ధ్యానించాడని నాకు తెలియాలి. అలా నాకు తెలిస్తే ఏ గురువునైనా నిన్ను సత్‌పదంలోకి తీసుకువెళ్తాడని అంగీకరించే వాడిని. అక్కడ కేవలం శబ్దం ఉంది. దానిని నామం లేక శబ్ద బ్రహ్మమంటారు. ఈ విషయాన్నే సంత్ కబీర్ చెప్పాడు.

సాధన లేక అభ్యాసం విషయంలో మూడు శబ్దాలు చెప్పాడాయన.

1. కర్ నైనన్ దీదార్ మహల్ మే ప్యారా హై ।
2. కర్ నైనన్ దీదార్ వహ పిండ్ సే పారా హై ।
3. తూ సురత్ నైన్ నిహార్ వహ అండ్ సే పారా హై ।

ఈ ఉదాహరణ నేను మీకు ఎందుకు చెబుతున్నానంటే సత్‌లోకంలోకి వెళ్ళడానికి మనసుకు ఏ పనీ లేదు. సంత్ సద్గురువునని నాకు నేను చెప్పుకున్న కారణంగా స్పష్టంగా చెబుతున్నాను. సత్యమైన జ్ఞానం పేరు సతగురువు. నానక్ పంథ కబీర్ పంథ, దాదూ పంథ, నిరంకార పంథ మొదలైన వాటిలో ప్రస్తుతం సురత్‌శబ్దం ప్రపంచంలో చాలా వ్యాపించింది. పరిశీలించి చూస్తే వేలాది పంథలు కనిపిస్తాయి. సత్యమైన, నిజమైన జిజ్ఞాసువులు జనన మరణాల నుండి రక్షింపబడాలనుకుంటున్నవారు, సత్యమైన పరమార్థం పట్ల కోరిక గలవారు దానికి వంచితులుగా ఉండకూడదు. నేను స్పష్టంగా వర్ణిస్తాను. వీరికి వాస్తవం గురించి తెలియదు. వీరిలో కాన్‌పూర్ నివాసి ఈ ఘూయీ ఒకరు. అందుకే నేను సంత్ కబీర్‌దో, మరో

సంతువాణినో ఋజువు చూపుతాను. ఇలాచేస్తే ఎవరికీ నా కథనం వలన, ప్రబోధం వలన సందేహములు మిగలవు. కబీర్ శబ్దం మరొకటి ఉంది.

అజర్ అమర్ ఇక్ నామ్ హై, సుమిరణ్ జో ఆవే ।
బిన్ ముఖడా కే జప కరో, నహీం జీభ్ డులావే ॥

ఉలటి సురతి ఊపర్ కరో; నైనన్ దరసావో ।
జాహు హంస పచ్ఛిమ దిశా, ఖిరకీ ఖుల్ వావో ॥

త్రివేణీ కే ఘాట పర్, హంసా నహవావో ।
పానీ పవన్ కీ గమ్ నహీం, వోహి లోక్ మంఝూరా ॥
తాహి బిచ్ ఇక్ రూప్ హై, వోహి ధ్యాన్ లగావో ॥

జిమీం అసమాన్ జహాం నహీం, వో అజర్ కహావే ।
కహే కబీర్ కోయీ సాధు జన్, వా లోక్ మంఝావే ॥

ఇతర పంథాయిల వారు నా మాటలను అర్థం చేసుకోలేరు. అందుకే ఈ ప్రమాణాలను ఇస్తున్నాను.

అజర్ అమర్ ఇక్ నామ్ హై, సుమిరణ్ జో ఆవే ।
బిన్ ముఖడా కే జప కరో, నహీం జీభ డులావో ।
ఉలటి సురతి ఊపర్ కరో, నైనన్ దరసావో ॥

సురత్‌ను పైకి తీసుకువెళ్ళమంటున్నాడు. ఎక్కడి వరకు మనసువే సమస్త చక్రములున్నాయో సహస్ర దళ కమలం, త్రికుటి నుండి భంవర్ గుఫా వరకు నేను వ్యాఖ్యానించిన దానికి ఇంకా ముందుకు సురత్ కేవలం శబ్దంను పట్టుకుంటుంది. అక్కడ గురు రూపం కళ్ళు, ముక్కు వంటి వాటితో ఏ సంబంధమూ లేదు. సురత్‌తో నామమును అందుకోనంత వరకు, ఆత్మకు అహంకారం ఉన్నంత వరకు నువ్వు ఆ దేశానికి వెళ్ళజాలవు.

చల్ ఆగే కో మర్ద్ ఫకీర్, సత్ పద్ సతగురు పద లే ధీర్ ॥

ధైర్యవంతుడివై నడువు. ధైర్యంతో సాధన చేయి.

బీన్ కీ ధున్ జహాం ప్రగటీ సత్ సత్ । సత్ పురుష్ దరశ్ పరస్ తత్ ॥

అక్కడ ఉన్న శబ్దం వీణతో సమానంగా ఉంటుంది. ఎందుకంటే వీణ మోగినపుడు విని పాము పారిపోతుంది. తన శరీరస్పృహ కోల్పోతుంది. దానికి ఎవరైనా పట్టుకున్నా, చంపినా దానికి తెలియదు. శారీరక, మానసిక

జ్ఞానాలు అక్కడ సమాప్తమవుతాయి. వీణాధ్వని ఒక విశేష ఆనందస్థితి యొక్క వర్ణన. బాబాసావన్‌సింగ్ జీ మహారాజ్ నిజ రహస్యం తెలుసుకున్న జ్ఞాత. కానీ జీవులకు ఆయన మాటలను అర్థం చేసుకునే యోగ్యత లేదు. 'సారీ దునియా' అనే పత్రికలో ఆయన రాశారు. "వీణా ధ్వనిని వినటం వలన విశేష ఆనందం లభిస్తుంది'...అని ఆ స్థితి వర్ణన సంక్షిప్త పదాలలో చేశారు. దీనికంటే ఎక్కువ వ్యాఖ్యానం ఏం చేయగలం?. అక్కడ మనానందం, వివేకానందం, జ్ఞానానందం, విజ్ఞానానందములు లేవు. అక్కడ సురతానందం ఉంది.

యహ కర్‌నీ కా భేద్ హై, నాహిఁ బుద్ధి విచార్ ।
కథనీ తజ్ కర్‌నీ కరే, తబ పావో కుఛ్ సార్ ॥

ఈ రహస్యాన్ని విప్పి నేనేం చేశాను? జీవితాంతం గురు రూపం, గురు స్వరూపం, గురువు పనిలో, గురువు మందిరంలో, గురువు ఆశ్రమంలో నిమగ్నమై ఉండకూడదని అర్హులకు మార్గాన్ని సులభతరం చేశాను. ఏ మనిషి జీవితాంతం తన గురువు లేక మరో ఇతర గురువు లేక మహాత్ముని జన్మస్థానం ఏదో, ఏ యింట్లో జన్మించాడో, ఏఏ మహిమలు చేసిపోయాడో, ఎందరికి ఆయన నామం ఇచ్చాడో, ఎన్ని ఆశ్రమాలు తెరిచిపోయాడో తలచుకుంటూ ఈ గుణాలనే వల్లెవేసి దానినే గురు భక్తి లేదా గురుప్రేమ అనుకుంటే అతడు అసలైన ఆ అంతిమ పదమును ప్రాప్తించుకోజాలడు.

గురువును ప్రేమించి, గురువు నుండి వివేక శక్తి, జ్ఞానము, తెలివిని స్వీకరించటమే గురు భక్తి. కేవలం ఇదే గురుభక్తి. మిగతా భక్తులన్నీ కాలం, మాయల పరిధిలోకి వస్తాయి. ఏ జీవులు ఇంకా మనసు, శరీరముల జ్ఞానములో ఆనందం పొందగోరుతారో వారికి గురువుగారి జన్మదినం నిర్వహించటం ఆయన కార్యాలను, చేసిన పనులను ప్రశంసించటం వంటివి ఇతర రకం భక్తి కంటే వేయింతలు శ్రేష్టమే అయినా ఇదే ఇష్టపదం కాదు – చేరవలసిన గమ్యం కాదు.

జహాఁ నహీఁ దేహ న గేహ న మాయా ।
జహాఁ నహీఁ సూరజ్ చాంద్ న ఛాయా ॥

కేవలం శబ్దము వినటమే సత్‌పదం స్థితి. అక్కడ దేహమును గురించిన జ్ఞానం ఉండదు. గేహం అనగా ఇల్లు. దీనిని గురించిన జ్ఞాపకము ఉండదు.

నా ఇల్లు హోషియార్‌పూర్‌లో ఉన్నదని గుర్తుకు రాదు. మరొకటి నేను దేహధారిని. సురత్ శబ్దమును విన్నప్పుడు దేహం, గేహం, మనసులో ఆలోచనలు ఉండవు. అక్కడ కేవలం శబ్దం, నామం ఉంటాయి. అక్కడ అన్నీ మరుపు కొస్తాయి. సూర్యచంద్రుల ఆలోచన కూడా ఉండదు. బహుశా నేను పొరబడి ఉంటాను. సత్‌పదంలో సూర్యుడు ఉన్నాడని, చంద్రుడు ఉన్నాడని, తారాగణం ఉందని చాలా మంది చెబుతుంటారు. భక్తి చంద్రుడు, జ్ఞానం సూర్యుడు. స్వామీజీ కథనం ఇలా ఉంది.

భక్తి చంద్రమా సూరజ్ జ్ఞానా, దోనోఁ గయే ఛిపాయీ ।

అనేక వాణిలలో, సంత్ వచనాలలో పై లోకాలలో కోట్లాది సూర్యచంద్రుల సంకేతం కనిపిస్తుంది. సూర్యచంద్రుల సంఖ్య కూడా చెబుతారు. ప్రవాహం లేదా చెరువును వైజ్ఞానిక పరీక్ష చేసి, ఈ చెరువు లోని నీళ్ళలో ఫలానా ఫలానా పదార్థాలు, ఇంతశాతం, ఇన్ని పాళ్ళు ఉన్నాయి; ఈ పర్వతంలో ఈ ప్రాంతంలో ఇంత బొగ్గుఉంది అని అంచనా వేస్తారు నిపుణులు. సూర్యుడు, చంద్రుడు, తారాగణాలు సత్‌లోక కిరణాలతో ఏర్పడతాయి. సత్‌లోకంలో ఈ సూర్య చంద్రులు, తారకలు లేవు. నా సురత్ శబ్దమును విన్నపుడు ఆత్మలో చేతనలు పుడతాయి. ఆత్మలో చేతనలు ప్రాకట్యమవుతాయి. కానీ సురత్ ఒంటరిగా శబ్దమును వింటే అందులో రెండు వస్తువులున్నాయి. ఒకటి –సురత్ లోపల ఆ సర్వాధార పరమాత్మను కలుసుకోవాలనే ప్రేమభావం – రెండవది ఆయనను చేరుకునే పద్ధతి – జ్ఞానం. ఈ అనుభవం ఆధారంగా సత్‌లోకంలో సూర్యచంద్రులు లేరని సాహసంతో చెబుతున్నాను. గొప్పలు చెప్పుకునే మహాత్ములు తమ ఆచరణ జీవనవిధానం చెబితే బాగుంటుంది. పుస్తకీయ జ్ఞానం కంటే అనుభవసారం కావాలి. రాధాస్వామి మతంలో అనుభవమే ఎక్కువ! స్వామీజీ ఇలా రాశారు.

పుస్తక్ పుస్తక్ ఛోడ్, తేరే భలే కీ కహూఁ ॥

పూర్ణ జీవిత గురువు యొక్క సాంగత్యం కావాలి. ఎందుకంటే జీవుని బుద్ధి మందంగా ఉంటుంది. సూక్ష్మంగా ఉండదు. మహా అనుభవజ్ఞుడైన గురువు మాటలను, బోధలను లోకులు అర్థం చేసుకోలేరు. కనుక పూర్ణగురువు జీవికి ఒక పని ఇస్తాడు. ఆ పనిని చేయటం వలన ఆ జీవుని మనసు నిర్మలం అవుతుంది. విషయాన్ని అర్థం చేసుకునే యోగ్యుడవుతాడు. కాన్‌పూర్ నివాసి ఘయీగారికి బాబాచరణ్ సింగ్ మహారాజ్ ఆజ్ఞ ఇచ్చాడు.

సురత్ శబ్దయోగ సంబంధిత సాహిత్యం ఎక్కడి నుండి దొరికినా చదవమని చెప్పారుట. ఎందుకంటే అప్పట్లో ఘయీ ఆవేశంతో ఉండేవాడు. ఆయన ఆజ్ఞ పాటించిన ఫలితంగా ఇతనికి ఈరోజు ఈ సంతోషం లభిస్తున్నది.

గురు జో కహే సో హిత్ కర్ మాన్ ।
గురు జో కహే సో చిత్ ధర్ ధ్యాన్ ॥

అందుకే గురువుగారి ఆజ్ఞను పాటించే అవసరం ఉంది. నా విషయంలో ఏం జరిగింది? నాకు రహస్యం బోధపడలేదు. కనుక దాతాదయాల్ మహారాజ్, "ఫకీర్! నామదానమిస్తూ సత్సంగాలు చేయించు" అని ఆజ్ఞాపించారు. "ఈ పనితో నీకు శుభం, మేలు జరుగుతుంది. నీకు రాధాస్వామి దయాలుని దర్శనం సత్సంగీయుల రూపంలో లభిస్తుంది" అని చెప్పారు. ఈ మాటలు 1918 నాటివి. రాధాస్వామి దయాల్ సత్సంగీయుల రూపంలో దర్శనమిస్తాడన్నాడాయన. సత్సంగీయులను నేను రాధాస్వామిగా అనుకుంటే మీ ఆకృతి గురువు కాదు. మీ కారణంగా కలిగిన జ్ఞానమే గురురూపం. స్వామీజీ కథనం ఇలా ఉంది.

గురుజ్ఞాన్ న పాయారీ సఖీ । తేరీ యోఁహీఁ ఉమర్ విహానీ ॥

ఇదీ సార భేదం, సార రహస్యం.

ఏక్ సత్త్ కా భాన్ ఫకీరా । అలఖ అగమ చల్ గహర్ గంభీరా ॥

ఈ సాధన వలన నాకు జ్ఞానం కలిగింది. సృష్టి రచన జరిగే స్థానం బ్రహ్మ, మాయ లేక కాలం. దాని ఉత్పత్తి ఒక పరమ తత్వంతో జరిగింది. జలం, వాయువు, అగ్ని-తత్వాలు. వీటిలాగే ఒక పరమతత్వం ఉంది. ఆ తత్వం యొక్క లీల జరుగుతుంటుంది. ఆ తత్వంలో గతి, చలనం కారణంగా సృష్టి రచన జరుగుతుంటుంది. సూర్యుడు, చంద్రుడు, దేవతలు, మనుషులు, పశువుల సృష్టి జరిగింది. ఈ జ్ఞానం వలన రాముడిని కలుసుకోవాలనే నా తపన సమాప్తమై పోయింది. ఇక తరువాత ఏమైంది?

కిస్ కీ తలాశ్ జో హర్ వక్త్ రోబరూ హై ।
యహ జుస్తజూ నహీఁ హై తోహీ నే జుస్త జూ హై ॥

ఒక తత్వం ఉందన్న నిశ్చయం, జ్ఞానం కలిగిన వారు అది ఓ ఆట ఆడుతుందనీ, అందరూ దానివలననే ఏర్పడి దానిలో విలీనం చెందుతారనే అంశాన్ని అర్థం చేసుకుంటారు. వారికి ఆ జ్ఞానం వలన జనన మరణాల

భ్రమ, ఇతర భ్రమలు సమాప్తమైపోతాయి.

రెండవది – జీవితంలో జ్ఞానం కలగడం వలన అంత్యకాలంలో 'జైసీ ఆసా వైసీ బాసా' ననుసరించి గురువు కృప వలన జనన మరణాల భ్రమలు సమాప్తమయ్యాయి. కేవలం సురత్‌శబ్ద సాధన వల్లనే నేనాస్థితికి చేరుకున్నాను. జీవనంలో పూర్ణిమలు చేసుకున్నాను. ఆనందం అనుభవించాను. నేను త్యాగమార్గం వాడిని కాను. గురునానక్ లాంటి వాడిని. ఆయన పూర్ణిమనాడు పుట్టారు. జీవితమంతా శబ్దాలను పాడి ఆనందం అనుభవించారు. పూర్ణిమలు జరుపుకున్నారు.

రాధాస్వామీ అచల్ ధామ్, జహఁ మిలే సచ్చా విశ్రామ్ ॥

మనసులో అశాంతి, అన్వేషణ ఉండేది. ఏదో వస్తువు అన్వేషణ, జ్ఞాన అన్వేషణ, భక్తి అన్వేషణ ఉండేది. అవన్నీ సమాప్తమయ్యాయి. సురత్‌శబ్ద యోగం పరిణామం ఇది.

మీరొచ్చారు. ఘయీ (కాన్పుర్ నివాసి) వచ్చాడు. ఇలా వచ్చే వాళ్ళకు ఏమివ్వాలి? నేనేం ప్రాప్తించుకున్నానో అదే ఇస్తాను. సంశయాలు, భ్రమలు సమాప్తమై, జనన మరణాల భ్రమలు సమాప్తమై జీవనపు పెనుగులాటలు ఇక్కడికి చేర్చాయి. నాకు శాంతి లభించింది.

1905లో పది నెలల వరకు దాతాదయాల్‌ను భగవంతుని స్వరూపంగా నమ్మి ప్రతివారం ఉత్తరం రాసేవాడిని. పది నెలలు పూర్తయ్యాక ఓ రోజు జవాబు వచ్చింది. "ఫకీర్! నేను నీ భావనలకు విలువనిస్తాను. నాకు సత్యం, వాస్తవం, శాంతి రాధాస్వామి మతంలో హుజూర్ రాయ్‌సాలిగ్‌రామ్ సాహెబ్ బహదూర్ నుండి లభించాయి. ఒకవేళ నీకు ఈ మార్గంలో నడవడంలో ఏ కష్టం అనిపించకుంటే నీవు వచ్చి నన్ను కలుసుకోగలవు" అని. ఈ వస్తువే రాయ్ సాలిగ్‌రామ్ సాహెబ్‌కు స్వామీజీ మహారాజ్ అశుద్ధాన్ని శుభ్రం చేసి, విసుర్రాయి విసిరి, సంపాదించినదంతా స్వామీజీ మహారాజ్‌కే అర్పణ చేశాక లభించింది. రాయ్‌సాహెబ్ ఒక చోట స్వామీజీ గుణగానంలో రాశాడు. "నా జీవనాన్ని అనుభవాలతో గడిచేలా చేశాడు. అనుభవాలలో నడిపించాడు. శాంతి ప్రదానం చేశాడు" అని. ఎక్కడ సురత్ శబ్ద యోగం, రాధాస్వామి మతం శిక్షణ దొరికినా ఆ సాహిత్యాన్ని చదువమని బాబా చరణ్‌సింహ్‌జీ ఘయీకి చెప్పాడు. అందుకే ఘయీ నా వద్దకు వచ్చాడు. రాధాస్వామి

మతం నడిపించేవారికి ఏం లభించింది?

పరమ గురు రాధాస్వామి దాతారే । వహీ మేరే జియే కే ఆధారే॥
గాఁవూఁ కస్ ఉన్ మహిమా భారీ । కరీ మో పే మహర్ దయా న్యారీ॥
సురత్ మన్ చరనన్ ఖేంచ్ లగాయ్ । లియా మోహి కృపాకర్ అపనాయ్ ॥
శబ్ద కీ గతి మతి అగమ్ అపార్ । లఖాయియా ఘట్ మే కిర్‌పా ధార్॥
దిఖా కర్ మన్ కే సభీ వికార్ । దయా కర్ దేతే సహజ నికార్ ॥
జగత్ కే భోగ్ సభీ దిఖలాయ్ । భావ ఉన్ చిత్ సే దియే హటాయ్ ॥
ఘూత్ మాయా నే కీ బహు భాంతి । నిరఖ్ దే బఖ్షీ మోహి శాంతి ॥

నాలోపల రకరకాల వికారాలు కలిగేవి. ఆయన దయతో వాటిని తొలగించేవాడని చెబుతున్నాడు. సాధకునిలోపల ప్రశ్న మరియు జవాబు, సందేహం, భయం, అనిశ్చయం, పుట్టకుంటే అతడు ఉన్నతిని సాధించలేడు. సందేహాలు పుట్టడం, దారి తప్పటం, ప్రశ్నోత్తరాల వలన ఇది సిద్ధిస్తుంది. బాబా హర్‌చరణ్‌సింహ మీ పై దయాలుడైన కారణంగా తను సైతం ఎవరిలోనూ ప్రకటం కానని-సాక్షాత్కరించనని చెప్పలేదా? ఆయన సత్ పురుషుడు. ఇంతకంటే ఎక్కువ పరమసత్యాన్ని ఎలా వర్ణించాలి? నీవు భ్రమలోకి రావటం మంచిదే అయింది. భ్రమలోకి రాకుంటే భ్రమ నుండి ఎలా బయటపడతావు? నీ పైన కాలం, మాయాగ్రసిత వాక్కుల సంస్కారం పడి ఉంది. నీవు భ్రమలలోకి వచ్చావు.

శబ్ద కీ గతి మతి అగమ అపార్ । ఛాయియా ఘట్ మే కిర్‌పా ధార్ ॥
దిఖాకర్ మన్ మే సభీ వికార్ । దయాకర్ లేతే సహజ్ నికార్ ॥

సత్యమైన అభ్యాసి అయిన ప్రతి మనిషి లోపల వికారాలు పుడతాయి. లేకుంటే బాగుపడటం ఎలా? మనసు లోపల సంశయాలు, భయాలు పుడితే మీరు ధన్యులు. ఇవే మీ నావను నదిలోనుండి దాటిస్తాయి.

జగత్ కే భోగ్ సభీ దిఖలాయ్। భావ్ వున్ చిత్ సే దియా హటాయ్॥

ప్రపంచంలో ఎన్ని భోగాలున్నాయో వాటిని భోగింపచేశారు. ఆయన పోస్ట్‌మాస్టర్ జనరల్‌గా చేశారు. ఏ భారతీయునికీ అంతకు ముందు ఆ పదవి లభించలేదు. ఆయనకు లభించింది. కొడుకుల, కూతుళ్ళ వివాహాలు

శ్రేష్ఠ కుటుంబాలలో జరిగాయి. అన్ని ప్రాపంచిక భోగాలనుభవించాడు. కాని సతగురువు తన వచనాల ద్వారా ఈయనను ఆ భోగాలలో చిక్కు పడనీయ లేదు. నాకు కూడా అంతరంలోని దయ బోధపడింది. ఆ జ్ఞానం ఏమిటంటే చూసిన దృశ్యాల వాస్తవం బోధపడింది. దాతాదయాల్‌జీ నాకు గురు పదవినిచ్చి అనుభవం కలిగించాడు. నేను ఎవరి అంతరానా సాక్షాత్కరించలేదు. కానీ నా పేరు మోగిపోతున్నది. బాబా అమెరికా, ఆఫ్రికా, ఇతర దేశాలలో ప్రజల అంతరాల్లో సాక్షాత్కరిస్తాడు. అనేకసార్లు జాగ్రదవస్థలో కూడా ప్రకటమై దర్శనం ఇస్తాడు అనుకుంటారు. కానీ ఈ మాట లేవీ నాకు తెలియవు. వాళ్ళు స్వయంగా వచ్చి చెప్పే వరకు నాకు తెలియదు. ఇదంతా ఆయన దయే! ఈ మాయాచక్రం నుండి వెలికి తీశాడు.

**ఘూత్ మాయా నే కియే బహు భాంతి। నిరఖ దే బఖ్షీ మోహె శాంతి॥**

హుజూర్ మహారాజ్ (రాయ్ సాలిగ్‌రామ్ సాహబ్) బుద్ధి ఎన్ని సందేహాలను లేవదీసినా చివరికి గురువు జ్ఞానం ఇచ్చి శాంతిని ఇచ్చాడు. సురత్ శబ్ద యోగపు ఇష్టపదం ఇది.

ఈ రహస్యం విప్పటం వలన జనన మరణాల నుండి రక్షింపబడ గోరే అర్థులకు లాభం కలుగుతుంది. సామాన్యులకేం లాభం? అని ఆలోచిస్తుంటాను. ఈ సంప్రదాయాలన్నీ కాలం, మాయల అంతర్గతంలోనివే! సూఫీ, కర్మనిష్ఠులు, మతనిష్ఠులు, వేదాంతులు, నవీ, తపీశ్వరులు అంతా కాలం మాయల పరిధిలోని వారే! అందరి ఆత్మల అహంభావాలూ తొలగిపోవు. వారికి దీనత్వం రాదు. ఆత్మ దీనం కావటం, లేదా మరొకటి కావటం అర్థం చేసుకోవటం అహంకారమే! ఇక్కడ నీటిబుడగలు పుడతాయి. ఏదో బుడగలోకి బుద్ధి వచ్చేస్తుంది. పశుపక్ష్యాదుల బుద్ధి తినటం, తాగటానికే పరిమితమై ఉంది. మనిషిలోనే బుద్ధి తీక్షణమై ఉంటుంది. బుద్ధికారణంగానే మనిషి దుఃఖితుడవుతాడు. మళ్ళీ దానికి చికిత్స కోసం వెదుకుతాడు. చికిత్స చేయడానికి గురువు లభిస్తాడు.

నేను నా గురువుకు ఏమిచ్చాను? ఏమీ ఇవ్వలేదు. ముకుటం మొదలైనవి. తీసుకువెళ్ళటం నా మనసుకు సంబంధించిన విషయాలు. కానీ దాతాదయాల్ దయ చూపి నా జీవన ధ్యేయమును పూర్తిచేశాడు. శాంతినిచ్చాడు. సనాతన ధర్మంలో కూడా ఓం శాంతి ఓం శాంతి అంటారు. కష్టపడిన తరువాత శాంతి లభిస్తే దానికి విలువనిస్తాడు మనిషి. ఎవరికైనా ఉచితంగా ఏదైనా

వస్తువు లభిస్తే అతడు దానికి విలువ ఇవ్వడు. ఉదాహరణకు ఒక నావ నదిలో బోర్లా పడింది. నావలో స్వాభావికంగా సహజంగా రక్షింపబడి ముప్పు తప్పించుకున్న వారికి అంత సంతోషం కలగదు. నదిలో మునిగి ఎవరైనా ఈతగాళ్ళ చేతులలోనో లేక తన ప్రయత్నం వల్లనో పడుతూ లేస్తూ మునకలు వేస్తూ బయటపడిన వారికి ఎక్కువ సంతోషం కలుగుతుంది. ఇదేవిధంగా కష్టపడటం వలన, కష్టాలను సహించిన తరువాత రహస్యం దొరికితే, ఇతరుల సహాయం వల్ల దొరికితే అప్పుడు అతనికి గురువు విలువ, కృపల గురించి తెలుస్తుంది. నాకు ఈ జ్ఞానం జీవనంలో పెనుగు లాటల తరువాత లభించింది. నేను ఇదే జ్ఞానాన్ని ప్రాపంచికులకు ప్రతిఫలం తీసుకోకుండానే అందిస్తాను. కనుక వారు దీనికి విలువ ఇవ్వరు. గౌరవం ఇవ్వరు. వ్యాధిగ్రస్థుడై నాలుగైదు నెలలు మంచంపై పడి ఉండి తరువాత ఆరోగ్యవంతుడైన వ్యక్తికి ఆరోగ్యం గురించిన విలువ తెలుస్తుంది. రోగం లేకుంటే ఆరోగ్యానికి విలువ ఏముంటుంది? నేను రత్నాలు, వజ్రాలు విరజిమ్ముతున్నాను. కానీ వీటిని ఎవరు గౌరవిస్తారు? విలువనిస్తారు? వీటి విలువ ఎవరికి తెలుస్తుంది? ప్రస్తుత మహాత్ములు, సంప్రదాయవాదులు శాంతి మార్గం చూపించరు. వాస్తవాన్ని చూపించడానికి బదులు ద్వైధీభావనలతో సందేహంలో పడేస్తారు. పంథాలు, సంప్రదాయాలలో జగడాలు ఉంటాయి. నేను ఈ అన్ని పంథలను ఒక వేదిక పైకి తేవడానికి ద్వైధీభావన, సందేహాలను తొలగించడానికి అందరికీ శాంతి లభించాలని స్పష్టంగా వర్ణిస్తున్నాను.

శాంతిని పొందడానికి సురత్ శబ్ద యోగ సాధన చేయాలి. ఎవరైనా పూర్ణగురువు లభించినప్పుడే అది ప్రాప్తిస్తుంది. లేదా సురత్ శబ్ద యోగం అశాంతికి కారణమవుతోంది. వేలాది సత్సంగీయులున్నారు. అందరూ భజన-సాధన జరగటం లేదని ఫిర్యాదు చేస్తుంటారు.

ఘయీ! ఇప్పుడు నీవు వెళ్తున్నావు. నేను నిజం చెబుతాను. ఇతరుల కోళ్ళ ఫారాల నుండి కోళ్ళను తీసి నా కోళ్ళఫారం నింపుకోవాలనే కోరిక నాకేం లేదు. నీ గురువు చరణ్‌సింగ్. ఆయన ఆ స్థానంలోని నియమాలను స్వీకరించి ఆచరిస్తూ నీ జీవితంలోని కర్మలననుభవించు. నీకు ఇష్టమైతే ఎప్పుడైనా వచ్చి కనిపించు. లేకుంటే లేదు. ఒకటి గుర్తుంచుకో! ప్రస్తుతం సంత్ మతం గురించి అసలైన జ్ఞానం లేనందున ప్రపంచం విడిపోయి,

విభక్తమై ఉంది. మనం సురత్ శబ్దయోగ అభ్యాసం తప్పుగా చేస్తాం. గురుయిజం వలలో చిక్కుపడి పరస్పరం ఏవగింపు, అసహ్యం, ద్వేషం, మత్సరం పెంచుకుంటాం. ఇది జీవితం. నీవు కాన్‌పూర్‌లోని బాబా జైమల్‌సింగ్ బ్యాస్ శాఖకు సెక్రటరీవి. సైగలతో ప్రేమతో ఈ సత్సంగాలలో పరస్పరం ఉన్న ద్వేషాలను దూరం చేసేటందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తూ ఉండు. నేను నీకు గురువును కాను. మహాత్ము డనిపించుకోవాలన్న ఆశ, గర్వం నాకు లేదు. ఈ పని చేయమని దాతా దయాల్ ఆజ్ఞ ఇచ్చాడు. పని కఠినంగా ఉండేది. సత్యాన్ని వర్ణించటం చెప్పటానికి కష్టంగా ఉండేది. విరోధులుండేవారు. హుజూర్ బాబా సాఁ వలేశాహ దగ్గరికి వ్యాస్‌కు నేను 1942లో వెళ్ళాను. "నిర్భయుడవై పని చేయి వెళ్ళు! నేను నీ రక్షకుడను. నీ బాధ్యత నాది" అన్నాడాయన. నా సాహిత్యం చదవండి. నేను చెప్పేది, రాసేది పూర్తిగా సరైనదని గురు పదవులపై ఉన్న మహాత్ములకు లోలోపల తెలుసు. కానీ వీరంతా సత్యమైన ఆ విచారధారకు సాహిత్యానికి ప్రోత్సాహమివ్వరు. ఒకవేళ వాళ్ళు అలా ఇస్తే వారి సాంగత్యం తప్పుడు పద్ధతిలో జీవులను అజ్ఞానం, కులం, మాయల చక్రం నుండి బయట పడనీయదు.

## పరమ పద ప్రాప్తి

చలోరీ సఖీ ఆజ్ పియా సే మిలావూఁ ।
తన్ మన్ ధన్ కీ ప్రీతి ఛుడావూఁ ॥

పుత్ర కళత్ర జాల్ ఛిటాకావుఁ । సున్న్ మండల్ ధుని అజబ సునావు ॥

గగన్ తఖ్త్ పర్ జాయ్ బిఠావూఁ । తీన్ లోక్ కా రాజ్ దిలావూఁ ॥

తిర్‌ఖైనీ తీరథ్ పరసావూఁ । మన్ మాధీ సే ఖూఁట్ ఛూడావుఁ ॥

కాల్ చక్ర్ సే తురత్ బచావూఁ । కర్మ కాట్ నిజ ఘర్ పహుఁచావూఁ ॥

మహాసున్న్ అవుర్ భఁవర్ గుఫా సే । సత్త్ పురుష్ దీదార్ కరావూఁ ॥

దీన్ దుర్‌బీన్ పురుష్ ఇక్ ఐసీ । అలఖ అగమ కే పార్ సమావూఁ ॥

రాధాస్వామీ పద్ హమ్ జానా । కహన్ సునన్ కా లగా ఠికానా ॥

చూడు! ఈ వాణిని స్వామీజీ మహారాజ్ రాశాడు. ఆయన మిమ్మల్ని

"ప్రియునితో కలుపుతాను. ఆయన వద్దకు చేరుస్తాను." అంటున్నాడు. ఒక ప్రశ్న ఉదయిస్తుంది. మనం ప్రియుడిని ఎందుకు కలవాలి! అని. మనం నివసించే ఈ ప్రపంచం ఒక కర్మక్షేత్రం. మనం ఇక్కడ దుఃఖితులమవుతున్నాం. అనేక రకాలుగా బాధపడుతున్నాం. ఎందుకు? దీనికి జవాబేదైనా ఉందా? నేను అన్వేషకుణ్ణి. హిందువును. బ్రాహ్మణుడను. నాకు మనవడు పుట్టాడు. జ్యోతిష్యునికి ఈ విషయం చెబితే అతడు జన్మనక్షత్రమును బట్టి వివరాలు చెప్పాడు. ఈ కుర్రవాడు పుట్టిన సమయాన్ని బట్టి, గ్రహాలను బట్టి వాడి నాయనమ్మ చనిపోతుంది అన్నాడు. మూడు నెలల తరువాత వాడి నాయనమ్మ చనిపోయింది. ఈ ప్రపంచం కర్మక్షేత్రం అని నమ్మవలసి వచ్చింది. మొన్న నా దగ్గరికి ఒక స్త్రీ, ఆమె భర్త వచ్చారు. వారికి ఏవోకష్టాలు ఎదురవుతున్నాయి. జ్యోతిష్యుని దగ్గరికి వెళ్ళి జాతకం చూపించుకున్నారు. మీకు చివరి ఘడియలు సమీపించాయని జ్యోతిష్యుడు చెప్పాడట. వెంటనే ఇతడు భృగుసంహిత జ్యోతిష్యుని దగ్గరకు వెళ్ళాడు. ఆయన రాసిన దానిని నాకు చూపించాడు. ఇతడు గతంలో తన బంధువుల ఆస్తిని అన్యాయంగా ఆక్రమించుకున్నందున ప్రస్తుతం ఈ విపత్తు కలిగిందని అందులో రాసి ఉంది. సంతానం లేదు. అతని భార్యను ప్రస్తావిస్తూ ఆమె వీపు పైన, పొత్తి కడుపు పైన ఒక చిహ్నం ఉండాలి అని రాసి ఉంది. ఆ స్త్రీని అడిగాను. "నిజమే! నాకు పొత్తి కడుపుపై గుర్తులున్నాయి. కానీ వెనుక వీపుపై సంగతి నాకు తెలియదు" అంది. ఆమె వీపుపై గుర్తులున్నాయని ఆమె భర్త ధృవీకరించాడు. ఒకవేళ మిగతా విషయాలు అబద్ధం రాశాడనుకుంటే ఈ గుర్తుల గురించి జ్యోతిష్యునికి ఎలా తెలిసింది అని ఆలోచిస్తాను. దీనిని బట్టి మనకు మన కర్మలను అనుభవించడానికి రుజువు దొరికిందని అనుకోవచ్చు. నేను కట్నీకి వెళ్ళాను. అక్కడో వ్యక్తికి, అతని కొడుకుకు పరస్పరం పడేది కాదు. నేనతని జన్మ పత్రిక తెచ్చాను. జ్యోతిష్యునికి చూపించాను. దానిని చూడగానే ఆయన శ్రీ మామ్‌చంద్‌కు జన్మపత్రిక చూపించడానికి వెళ్ళాడు. పదవ ఇంట రాహువు ఉన్నందున అతనికి తండ్రితో పడదని జ్యోతిష గ్రంథంలో రాసి ఉంది. ఈ ప్రపంచంలో మనకు లభించేదంతా మన కర్మల ఫలమని పై ఉదంతం వలన నిర్ణయానికి మనం రావచ్చు. ఎవరైనా ఈ కర్మల చక్రం నుండి బయటపడగోరితే వారికి ఈ సురత్ శబ్దయోగమార్గం ఉంది. ఇతరులకు కాదు. ప్రజలందరూ పాటించే విషయం కూడా ఇది కాదు. అందరూ ఇటువైపు రాకూడదు కూడా! మీరొస్తారు. ఇది నా కర్మ. నేను చేస్తున్నాను.

నాకు ఓ జ్యోతిష్యుడు చెప్పాడు. "మీ తొమ్మిదో ఇంట గ్రహాలన్నీ ఏకత్రితమై ఉన్నాయి. ఈనాటి వరకూ ఎవరూ చేయని పనిని మీరు మీ చివరి ఆయువులో చేస్తారు. ఆ పనేమిటో నాకు తెలియదు. చెప్పలేను. కానీ విలక్షణమైన పనిని చేస్తారు" అన్నాడు.

నీవు ఈ మాయాచక్రం నుండి బయటపడగోరితే దానికి చికిత్స ఏమిటి?

మన విచారాలు, భావాలు, ఆశలతో కర్మ సంబంధం ఉంది. మనిషి తన మనసు చక్రం నుండి బయట పడనంతవరకు కర్మ చక్రం నుండి బయటపడజాలడు. ఎందుకంటే కర్మ ఎప్పుడు జరిగినా కోరికతో జరుగుతుంది. కోరిక మనసులో పుడుతుంది. ఈ కర్మచక్రాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతో ప్రయత్నిస్తాను. తిరుగుతుంటాను. నేను బయటి ఊళ్ళకు వెళ్ళినపుడు అక్కడి వారు చెబుతున్న సంఘటనలను విని ఆశ్చర్యపోతుంటాను. గత ఇరవై రెండు సంవత్సరాలుగా అంధురాలై ఉన్న ఓ స్త్రీని నా ఎదుటికి తీసుకువచ్చారు. ఆమె నాతో ఇలా చెప్పింది. "నాకు ముగ్గురు కొడుకులు. ఒక కొడుకుకు ఓ వ్యాధి సోకింది. నేను ఎంతో కలత చెంది మిమ్మల్ని తలచుకున్నాను. మీరు ప్రగటమయ్యారు. మూడు ఔషధాలు చెప్పారు. వాటిని ఇస్తే పిల్లవాడు ఆరోగ్యవంతుడయ్యాడు" అంది. "నువ్వు అంధురాలివి కదమ్మా! నన్నెలా గుర్తుపట్టగలిగావు" అని అడిగాను. "బాబా! నీ తలపైన టోపీ ఉంది. గడ్డం ఉంది. అదీగాక నేను నీ కంఠ స్వరాన్ని బాగా గుర్తుపడతాను" అంది.

సరసాహేడీ గ్రామంలో ఓ పిల్లవాడు తీక్షణమైన జ్వరంతో బాధపడు తున్నాడు. "ఎల్లుండి బాబా వస్తాడు. ఆయన నుండి ప్రసాదం తెస్తాను. నీవు బాగై పోతావు" అని అతని తల్లి అందట. ఆ రాత్రే పిల్లవాడికి కల వచ్చింది. కలలో ఫకీర్ సాక్షాత్కరించి స్వయంగా ప్రసాదం తినిపించాడు. ఆ రోజే ఆ పిల్లవాడికి జ్వరం తగ్గిందట. కారణం! ఆ కుర్రవాడికి తల్లి ఇచ్చిన ఆలోచనలే!

మేధస్సు పై ఎలాంటి సంస్కారాలు, భావ విచారాలు పడితే అలా మనిషి కర్మలు ఏర్పడతాయి. కర్మలను చేసేవారు, చెడగొట్టేవారు ఎవరు? అది నీ మనస్సే. ఎలా ఎలా విచారిస్తావో, ఆలోచిస్తావో, ఎలా నీ ఆశలుంటాయో అలాగే కర్మ జరుగుతుంది. తన అదృష్టాన్ని ఏర్పర్చుకునేదీ, చెడగొట్టుకునేదీ మనిషే. వేదశాస్త్రములు శ్రేష్ఠ జీవనం గడపడానికి

'శివసంకల్పమస్తు' మార్గం చూపాయి. కనుక కళ్యాణకర, శుభకర విచారాలను పెట్టుకో.

నేను నిజం చెప్పక ప్రజల నుండి గౌరవం పొందితే నేను నా కర్మలను ఏర్పర్చుకుంటాను మోసం చేసి వాటిని చెడగొట్టకోనుకదా? కనుక చెబుతున్నాను. నేటి వరకు పుట్టిన మహాత్ములందరూ సమయానుసారం, కాలాన్ని బట్టి జీవులకు ఉత్సాహమివ్వకుండా పరదా పెట్టారు. తమ గద్దెలు, ఆశ్రమాలు కట్టుకున్నారు. ప్రజల నుండి గౌరవాదరాలను పొందారు. పంథల క్రమం జారీ చేశారు. దాని ఫలితంగా మనం భిన్న విభిన్న సంప్రదాయాలలో, పంథలలో విభజింపబడ్డాం.

నేను కట్‌నీ లో ఒకరింటికి భోజనానికి వెళ్ళాను. అక్కడికి సంత్ కృపాల్‌సింగ్ మహారాజ్ శిష్యుడు వచ్చాడు. "బాబా! మొన్న మీరు నాకు కలలో దర్శనం ఇచ్చారు. కనుక తమ దర్శనార్థం వచ్చాను" అన్నాడు. నేను ఆశ్చర్యపోయాను. సంత్ కృపాల్‌సింగ్‌జీ శిష్యునికి నా గురించిన ఊహ, ఆలోచన ఎలా వచ్చింది? మర్నాడు సత్సంగం చేశాను. "నేను కుక్కవలె ఇంటింటికి తిరిగి రొట్టె తింటాను. కానీ నా కర్తవ్యం ఏమిటి? ఎవరి ఇంట్లో రొట్టె తింటే వారి ఇంట్లో దొంగలు పడితే మొరిగి మొరిగి ఇంటి వారిని మేల్కొలపాలి. హెచ్చరించాలి. నేను కూడా ఇలాగే మేల్కొలుపుతుంటాను. "నీ అంతరంలో ప్రగటమయ్యే రూపాల కారణంగా నీవు దోపిడీకి గురవుతున్నావు. నా రూపం సాక్షాత్కరిస్తే నా ఎదుటికి వచ్చి ముక్కు నేలకేసిరుద్దుతావు. నా గుణగణములను గానం చేస్తావు. మరొకరి రూపం ప్రగటమైతే వారి ఎదుట ముక్కునేలకేసి రాస్తావు. వారికి డబ్బు లిస్తావు. ఆదర గౌరవాలిస్తావు. దోపిడీకి గురవుతున్నావు. నీ అంతరంలో ప్రగటమయ్యే రూపాలన్నీ కాలం, మాయల రూపాలని నేను మేల్కొలుపుతున్నాను. నువ్వు అనవసరంగా దోచుకోబడుతున్నావు. మానవజాతికి మేలుచేకూర్చడం కోసం, నివృత్తి మార్గం ప్రాప్తించుకోవటం కోసం నేను సత్యంతో పనిచేస్తున్నాను. ఇంతకు ముందు ఏ మహాత్ముడూ ఇంత స్పష్ట వచనాలలో వాస్తవాన్ని వర్ణించలేదు. ఒకవేళ వర్ణించినా ఎవరికీ అర్థం కాకుండా వర్ణించారు. అంత్యసమయంలో గురువు వచ్చి తీసుకువెళ్తాడన్న ఆలోచన కారణంగా ఎంతో మంది దోపిడీకి గురయ్యారు. కోట్లాది రూపాయల ఆస్తులు అర్పించుకున్నారు. ఫలితంగా మఠాలు, ఆశ్రమాలు, దేరాలు ఏర్పడ్డాయి.

ఎలా ఏర్పడ్డాయి? ఎవరు నిర్మించారు? వాస్తవం మీకు తెలియదు గనుక డబ్బు ఇచ్చారు. నా పైన బాధ్యత ఉంది.

తూ తో ఆయా నర దేహీ మే ధర్ ఫకీర్ కీ భేషా ।
దుఃఖీ జీవ కో అంగ లగాకర్ లేజా గురు కీ దేశా ॥

తీన్ తాప్ సే జీవ దుఃఖీ హై నిబల అబల అజ్ఞానీ ।
తేరా కామ్ దయా కా భాయీ నామ దాన్ దే దానీ ॥

రెండేసి వందల మందిని వరుసగా హాలులో కూర్చోబెట్టి నామదానం ఇచ్చే గురువుల వలె నామమును నేనివ్వలేను. వారి పద్ధతి తప్పు అని నేననటం లేదు. స్వల్పమైన తెలివి, స్వల్ప జ్ఞానం, స్వల్ప బుద్ధిగల వారికి ఇలాంటి పద్ధతి సరైనదే.

ఈ కర్మచక్రం నుండి బయటపడాలనీ, పదే పదే జన్మనెత్తకూడదని, కర్మ వలయంలో చిక్కి దుఃఖపడకూడదనుకునే వారి కోసమే ఈ శబ్దయోగ మార్గం. కేవలం అలాంటి వారి కోసమే! ఇతరులకు కాదు.

చలోరీ సఖీ ఆజ్ పియా సే మిలావుఁ ।
తన్ మన్ ధన్ కీ ప్రీతి ఛుడావూఁ ॥

తనువు, మనసులపట్ల పెంచుకున్న ప్రీతిని ఎలా వదులుతావు? నీవెవరివో తెలుసుకొనేంతవరకు, ఆ జ్ఞానం నీకు కలిగేటంతవరకు తనువు, మనసు, ధనములపై ప్రీతి నశించదు. ఉదాహరణకు మందిరానికి వస్తారు. తింటారు, తాగుతారు. ఉంటారు. కానీ మీరు మందిరం మీదనుకోరు. కనుక మీకు మందిరంపై మోహం కలగదు. ఇదే విధంగా ప్రపంచం మనది కాదని మనం మరో దేశవాసులం అని మనకు విశ్వాసం కలగనంతవరకు తనువు, మనసు, ధనములపై ప్రీతి వదలదు. నేను బయటికి వెళ్ళినా ఇక్కడ నాదంటూ ఏమీ లేదు. నా ఊరు హోషియార్‌పూర్ అనే విశ్వాసం నాకు ఉండేది. ఎన్నో చోట్లకు వెళ్ళి తిరిగి వచ్చేస్తాను. కానీ నాకు ఏ చోటు పైనా, ఏ ప్రాంతంపైనా మోహం కలుగలేదు. ఇదే విధంగా తనువు, మనసు, ధనం నీది కాదని నీకు నిశ్చయం కలగనంతవరకు వీటినుండి విముక్తి దొరకదు. మనసు నుండి బయటపడటం నాకు కష్టంగా ఉండేది. ధనం, తనువుల మమకారం, ఆసక్తి నుండి బయటపడగలిగాను గానీ మనసు నుండి బయటపడ లేదు. దాతాదయాల్‌జీ మహారాజ్ నాకు గురువుపదవిని ఇచ్చి

నన్ను మనసు నుండి బయటపడేశాడు. "బాబా! నువ్వు అంతరంలోకి వచ్చి నా సురత్‌ను పైకి లాగావు అనో, ఔషధం చెప్పావనో, పుత్రులనిచ్చావనో" చెబుతారు. కానీ నాకా విషయాలే తెలియవు. నేను సైతం దాతాదయాల్ రూపమును అంతరంలో చూసేవాడిని. అది దాతాదయాల్ కాదనే నమ్మకం ఏర్పడింది. నన్ను గురువుగా భావించిన సత్సంగీయులు తమ అంతరంలో నా రూపం ప్రగటం చేసుకున్నవారు, ఔషధమిచ్చానని చెప్పిన సత్సంగీయులే నా గురువులు.

ప్రపంచంలో నాకు ధనం అవసరం లేదు. నా ప్రియతమ పరమాత్మ ఇంటికి వెళ్ళాలనే జిజ్ఞాస ఉండేది. లేకుంటే బహుశా నేను సైతం ఇతర మహాత్ముల వలె ప్రపంచాన్ని దోపిడీ చేసే వాడినేమో! నా పేరును డప్పు కొట్టుకునేవాడినేమో! అన్ని సంప్రదాయాలు, పంథలవారు, ముసల్మానులు నా వెంట తిరుగుతుంటారు.

మిశ్రిఖ్ తీర్థం వద్ద ఒక బస్తీ ఉండేది. అక్కడ ఇద్దరు ముస్లిం స్త్రీలను భూతం ఆవహించేది. దానిని వదిలించుకోవడానికి ముస్లిం పద్ధతులన్నీ ప్రయోగించినా లాభం లేకపోయింది. నన్ను కలిసే కృష్ణమోహన్ అనే వ్యక్తి వాళ్ళ బంధువుకు నాకు ఫోటో ఇచ్చి "ఈసారి భూతం ఆవహించినప్పుడు ఇది చూపించండి" అన్నాడట. వారు అలా చేశాక ఇక ఆ స్త్రీలకు భూతం కనిపించలేదట.

"ఏం ఫకీర్! ఆ స్త్రీలనావహించిన భూతాలను తరమడానికి నువ్వు వెళ్ళావా" అని ఆలోచించాను. లేదు. కృష్ణమోహన్ వారికి ఫోటో అందించి నప్పుడు ఇచ్చిన ఆలోచనే పని చేసింది. మనిషి కష్టంలో, దుఃఖంలో ఉన్నప్పుడే ఆలోచనా విచారాన్ని స్వీకరిస్తాడు.

**పుత్ర కళత్ర జాల ఛుట్‌కావూఁ । సున్న్ మండల్ ధున్ అజబ సునావూఁ ॥**

నీ సురత్‌ను సాధనలో అధిరోహింపచేస్తూ మనసు చక్రం నుండి వెలికి దీసి మనసు సంకల్ప వికల్పాలను లేవదీయని చోటికి తీసుకువెళ్ళమని సంతులు ఉపదేశిస్తారు. అభ్యాసం చేస్తూ సురత్ సున్న్‌లోకి వెళ్ళినప్పుడు మనసు సంకల్ప వికల్పాలు, విచారాలు ఆగిపోతాయి.

ఈ స్థితి తరువాత పూర్ణగురువు లభిస్తేనే ఎవరైనా ముందుకు వెళ్ళగలుగుతారు. రాధాస్వామి మతంలో త్రికుటిలో గురువు, దశమద్వారం

నుండి ముందుకు పోతే సద్గురువు దొరుకుతాడని చెబుతారు. ఇప్పుడు మీరు కింది శ్రేణులలో ఉన్నందున ముందుకెలా వెళ్తారు? మీకు ప్రపంచం కావాలనుకుంటారు. ఈ మార్గం సాధారణ ప్రాపంచికుల కోసం కాదు. పూర్ణ వైరాగ్యం లేనంతవరకు బహిరంగంగా నువ్వు నామం తీసుకున్నా లాభం లేదు. బాహ్య నామం వలన ఏమీ లభించదు. కనుక అందరికీ నామమివ్వకూడదు. మనుషులందరూ ఈ నామం స్వీకరించడానికి అర్హులు కారు. వారికి 'శివసంకల్పమస్తు' మార్గం చూపాలి. ఇవాళ రేపటి సత్సంగీయులు వేదమార్గ ఖండన చేస్తారు. విమర్శిస్తారు. వేదమార్గమును వదిలేస్తే తమ స్థితి అటు ఇంటికీ, రేవుకూ చెందని చాకలి కుక్కలా అవుతుందని వారికి తెలియదు. గృహస్థులు సదా తమ విచారాలను శుద్ధంగా ఉంచుకోవాలి. నేను నామధారిని. శబ్ద, ప్రకాశాలు దర్శనమిచ్చాయి. గీతలో చెప్పే దానిని బట్టి ఇక నాకు కర్మధర్మములవసరం లేదు.

'పాప పుణ్యమయ దోవూ కహావత్" అన్నారు నానక్‌గారు.

కానీ అంత్య సమయంలో మెదడు సరిగ్గా పనిచేస్తుందనే నమ్మకం ఏముంది? అభ్యాసి మెదడు మొద్దుబారి పనిచేయకపోతే, చివరి ఘడియలలో శబ్దం వినిపించుకుంటే, 'పాప పుణ్యమయ దోవూ కహావత్' అనుకుని అతడు చేస్తున్న సమస్త కర్మ అనుభవించవలసి వస్తుంది. కనుక శ్వాస ఉన్నంత వరకు వేదమార్గం-శుభసంకల్పమస్తును, కళ్యాణకర ఆలోచనలను త్యజించవద్దు. లేదా పొరపాటు జరిగిపోతుంది.

" సంత్ తబ్ లగ్ భయ కరే జబ్ లగ్ పింజర్ సాథ్ "

అన్నారు కబీర్. మరి గృహస్థులు ఏం చేయాలి? గృహస్థులు ఉన్నతస్థాయి సాధన చేయజాలరు. నేను కూడా గృహస్థుడినే.నాకు పరమాత్మ సహాయం లభించింది. తిండి గురించిన చింతలేదు. శారీరక సేవచేసే వారికీ కొదవలేదు. ఏ బాధ్యతా లేదు. ఈ సౌకర్యాలు లేకుంటే బహుశా నేను కూడా ఈ మాటలు అననేమో! గృహస్థజీవితం కష్టం. సాధ్యమైనంతవరకు నా నడవడిని శుద్ధంగా ఉంచాను. ఏ పాప పుణ్యాలూ చేయలేదు. నీ ఆలోచనలో, ఆచరణలో ప్రవర్తనలో స్వార్థం, మోసం ఉంటే నీవు అపరాధివి. ప్రవర్తన సరిగా ఉంటే పాపం లేదు. పుణ్యం లేదు.

నేను స్వార్థంతో పనిచేయలేదు. చాలాసార్లు ప్రస్తుతం ఉన్న గురుయిజానికి

విరుద్ధంగా మాట్లాడతాను. ఎందుకంటే నాపై ఒక బాధ్యత ఉంది. నేను చెప్పే సత్యాన్ని విని ఈ ప్రస్తుత గురువులు సత్యమును వర్ణించటం ప్రారంభిస్తారు. నేను స్పష్టంగా చెబుతున్నాను. మృత్యువేళలో గురువో, దేవుడో, దేవతో వచ్చి నిన్ను వెంట తీసుకుపోతారని నమ్మించటం మోసం కాదా? నేను కూడా వారిలాగే పరదా పెడితే వేలమంది నా వెంట తిరిగేవారు. వారిని దోచుకు తినేవాణ్ణి. సంత్ వాణి ఇలా ఉంది.

కర్మ్ ప్రధాన విశ్వకర్ రాఖా । జో జసు కీన్హ సు తస్ ఫల్ చాఖా ॥

"కర్మ ఎలా చేస్తే అలా అంత్య సమయంలో అనుభవించవలసి వస్తుంది" అన్నారు. స్వామీజీ మహారాజ్, నేను నిర్భయ పురుషుణ్ణి. ప్రకృతి నా మెదడును కదిలించి నన్ను ఏదో ఒక ధ్యేయం కోసం ఇక్కడికి పంపింది. ఎంతటి మహాత్ముడైనా మనిషికి ఉఫ్‌మని మంత్రం ఊది జనన మరణాల చక్రం నుండి విముక్తి కలిగించడు. నీ మేలును, నీ శుభాన్ని అనగా కళ్యాణాన్ని నీవే స్వయంగా చేసుకోవాలి. నీకు గురువు నిజమైన రహస్యం చెబుతాడు. సత్యాన్ని వర్ణిస్తాడు. కనుకనే నేను రాధాస్వామి మతం ఎదుట శిరసు వంచుతాను. రాధాస్వామి దయాలుడే సద్గురువు. శబ్దస్వరూపుడు. దీనినే నేను శబ్ద బ్రహ్మ అంటాను. బాహ్య గురువు నీకు సహాయం చేసి నీ సురత్‌ను శబ్ద ప్రకాశాలలోనికి తీసుకువెళ్ళాలి. ఇది బాహ్యగురువు మహిమ, గొప్పదనం. గౌరవాన్ని, ఆదరాన్ని పొందిన గురువులు, తమ గతం ఎలా గడిచిందో ఆలోచించాలి. నా పరిణామం వారికంటే చెడుగానూ ఉండవచ్చు. కానీ నేను ఈ జన్మలో ఏ మోసం చేయలేదు. గతజన్మల కర్మలేవైనా మిగిలి ఉంటే బహుశా దుఃఖం అనుభవిస్తానేమో! మీరు మందిరాలకు వెళ్తారు. డబ్బు లిస్తారు. మీకు సరైన మార్గం చూపించటం నా కర్తవ్యం. కళ్యాణకర–శుభకర మార్గంపై నడవండి. సత్సంగం వినండి. దాని వలన అసలు విషయం ఏమిటనేది మీకు అర్థం కావాలి. మనసు పల్టీలు కొట్టడం లేదా సంకల్పాలను లేవదీయడాన్ని వదిలివేయాలంటే దానికి ఒకటే చికిత్స! స్మరణ–ధ్యానములను చేయాలి. మనసు తప్పుడు ఆలోచనలను లేవదీయవద్దు. ఆ తరువాతే నీ చిత్తవృత్తి అంతరంలో నిలుస్తుంది. ఇక సున్న్ స్థితిలోకి వెళ్ళగలుగుతావు. మనసు వశంలో ఉండక పోవడం నీ గ్రహాల ననుసరించి

ఉంటుంది. గురువు కర్మను కూడా అనుభవింపచేస్తాడు. చికిత్స కూడా చేస్తాడు. గ్రహాల వలన కలిగే కష్టం తగ్గిపోవడానికి తన జ్ఞానము ననుసరించి సలహా ఇస్తాడు. ఉదాహరణకు ఒక ఉదంతం చెబుతాను. ఒక మంత్రిగారి వద్ద అనుభవజ్ఞుడైన గురువు ఉండేవాడు. ఓ రోజు మంత్రి తన కూతురు, కొడుకుల భవిష్యత్తు ఎలా ఉందని గురువును ఆసక్తిగా అడిగాడు. మహాత్ముడు వెంటనే సమాధానం చెప్పలేదు. మంత్రి రెట్టించి అడిగితే చెప్పడానికి నిరాకరించాడు. ఇది చూసి మంత్రిగారికి మరింత కుతూహలం పెరిగి మళ్ళీమళ్ళీ బతిమాలుతూ అడగగా "నీ కూతురు ఓ వేశ్య అవుతుంది. కొడుకు గడ్డి అమ్ముకుని పొట్ట పోషించుకుంటాడు" అని చెప్పాడు మహాత్ముడు. ఇది విని మంత్రిగారికి ఎంతో బాధ కలిగింది. "మహారాజ్! వారి మేలుకోసం ఏమైనా చేయండి" అని ప్రార్థించాడు. "సమయం వచ్చినప్పుడు వారికి నా వలన ఎంత వీలైతే అంత మేలు చేస్తాను" అని జవాబిచ్చాడు మహాత్ముడు. సందర్భం వచ్చింది పోయింది. కాలం గడిచింది. కొన్నాళ్ళ తరువాత మరో దేశం రాజు వీరి రాజ్యంపైకి దండెత్తి వచ్చాడు. రాజు, మంత్రి ఇద్దరూ చంపబడ్డారు. మంత్రి కూతురు ఓ వేశ్య చేతుల్లో పడింది. వేశ్యావృత్తి చేపట్టి ధనం సంపాదించసాగింది. మంత్రిగారి కొడుకుకు ఏ పనీ దొరకనందున గడ్డి కొని అమ్మటం ప్రారంభించాడు. కొన్నాళ్ళకు మహాత్మునికి తనకు అంత్యకాలం సమీపించిందని తెలిసిపోయింది. తను మంత్రి గారికిచ్చిన మాట జ్ఞాపకానికి వచ్చింది. వెంటనే బయల్దేరి మంత్రిగారి కూతురును కలిశాడు. ఆమె మహాత్ముణ్ణి గుర్తించలేదు. తన వివరాలు చెప్పి తనను తాను పరిచయం చేసుకున్నాడు. గతం గుర్తొచ్చేసరికి మంత్రిగారి కూతురు చాలా సిగ్గుపడింది. బాధపడింది. "బిడ్డా! ఇందులో నీ తప్పేమి లేదు. ఇదంతా నీ నుదుట రాసి పెట్టే ఉంది. నిత్యం కొత్త-పురుషుడిని అనుభవించటం నీ భాగ్యంలో రాసి ఉంది. కనుక విటులు వస్తారు. కనుక నీవు నీ రుసుమును పెంచు. అత్యధికంగా వెలకట్టు. అలా వసూలైన డబ్బులో నుండి నీ కోసం అత్యంత సామాన్యమైన, సాధారణమైన తిండికీ బట్టలకూ మాత్రం స్వల్పంగా వాడుకుని మిగిలినదంతా దానం చేయి. నీ భవిష్యత్తు గౌరవప్రదంగా ఉంటుంది. పరలోక జీవనం సైతం బాగుపడుతుంది" అన్నాడు. ఆ తరువాత మంత్రిగారి కొడుకు దగ్గరికి వెళ్ళాడు. "నీ అదృష్టంలో గుర్రాలకు

ప్రతిరోజు గడ్డివేసే పని రాసి పెట్టి ఉంది. కనుక నీవొక గుఱ్ఱం కొనుక్కో మర్నాడు దానిని అమ్మేయ్. ఇలా ప్రతిరోజు ఓ కొత్త గుఱ్ఱం కొని అత్యధిక లాభానికి అమ్ముతూ ఉండు. ఇలా సంపాదించిన డబ్బులోనుండి నీ తిండికీ, బట్టకూ పోను మిగిలినదంతా దానం చేసెయ్యి. ఇలా చేస్తేనే ఇహపరాలు బాగుపడతాయి." అని చెప్పి వీడ్కోలు తీసుకున్నాడు.

ఇదీ యుక్తి. సత్పురుషులు జీవులపై ఉన్న గ్రహాల ప్రభావాలను సైతం మార్చేస్తారు.

నీవు నీ కర్మను బాగు చేసుకోగోరితే దానం చేయి. దానం పనికొస్తుంది. ఎక్కువ దానం చేయలేకపోతే ప్రతిరోజు రాత్రి వంట చేసేటప్పుడు కొద్దిగా పిండిని తీసి వండి  ఆకలిగొన్న పశువులకో, కుక్కలకో వెయ్యి. గొప్ప ధనవంతుని దానం కంటే ఈ దానం ఎక్కువ మహిమ గలదవుతుంది.

ఓ బ్రాహ్మణుడు ఉండేవాడు. అనేక యజ్ఞాలు చేశాడు. కొంతకాలానికి పేదరికం పీడించసాగింది. "ఏ రాజు దగ్గరికైనా వెళ్ళి ఒక యజ్ఞ ఫలితాన్ని ఇచ్చి దానికి బదులుగా ధనం తీసుకురా. మన జీవితం హాయిగా గడిచిపోతుంది" అని సలహా చెప్పిందతనికి భార్య. బ్రాహ్మణుడు సరేనన్నాడు. బయల్దేరుతుండగా భార్య ఐదు రొట్టెలను మూటగట్టి ఇచ్చి దారిలో ఎక్కడైనా అకలివేస్తే తినమని చెప్పింది. బ్రాహ్మణుడు కాలినడకన బయల్దేరాడు. నడిచి నడిచి మధ్యాహ్నం వేళకు ఓ బావి దగ్గరికి చేరుకున్నాడు. స్నానం ధ్యానం చేసుకుని రొట్టె తినబోయాడు. ఒక కుక్క తన ఐదుగురు సంతానంతో వచ్చి తోక ఊపసాగింది. ఆ బ్రాహ్మణునికి కుక్కపై దయకలిగింది. తన చేతిలోని రొట్టె దానికి ఇచ్చి మరో రొట్టె తీసుకుని తినబోయాడు. కుక్క మళ్ళీ తోక కదిలిస్తూ దీనంగా చూడసాగింది. దానినీ వేశాడు. అలా ఐదు రొట్టెలు కుక్కకు వేసి తను ఆకలితోనే ముందుకు సాగిపోయాడు. రాజు వద్దకు చేరుకుని తన విషయం వివరించి యజ్ఞఫలమిస్తాననీ బదులుగా ధనమిమ్మనీ కోరాడు. రాజు గారి దగ్గర అనుభవజ్ఞుడైన గురువు ఉన్నాడు. రాజు గురువు గారిని సలహా అడిగాడు. "రేపు రమ్మనండి" అన్నాడు గురువు. రాజు అలాగే చెప్పాడు. బ్రాహ్మణుడు మర్నాడు రాజుగారి దర్బారుకు వెళ్ళగానే, "రాజా! ఇతడు మొన్న ఒక యజ్ఞం చేశాడు. దాని ఫలమిమ్మని అడగండి.

బదులుగా బ్రాహ్మణుడు ఏది అడిగినా ఇవ్వండి" అన్నాడు గురువు. రాజుగారు బ్రాహ్మణునితో "పండితోత్తమా! నిన్నగాక మొన్న మీరొక యజ్ఞం చేశారు. దాని ఫలమివ్వండి. ఏం కావాలంటే అది మా నుండి తీసుకువెళ్ళండి" అన్నాడు.

"మొన్న నే నే యాగమూ చేయలేదే" ఆశ్చర్యంగా అన్నాడు బ్రాహ్మణుడు. "మొన్న మీరు స్వయంగా ఆకలితో ఉండి కుక్కకు రొట్టెలు తినిపించారు. దాని ఫలమివ్వండి చాలు" అని కల్పించుకున్నారు గురువుగారు. బ్రాహ్మణునికి అర్థమైంది. ఆ యజ్ఞఫలం ఇవ్వడానికి నిరాకరించి అక్కడి నుండి నిష్క్రమించాడు.

వేలకొద్ది రూపాయలివ్వటమే దానమని అనుకోకండి. నీ కడుపు మాడ్చు కొని ఇతరులకు చేసేదే అసలైన సహాయం. అసలైన దానం. నీ వ్యక్తి గత ఖర్చు నుంచి మిగిల్చి దానం చేయాలి. నేను మీకు జీవించే మార్గం చెబుతున్నాను. మన ఖర్చులో నుండి మిగిలించి చేసే దానం లాభదాయక మవుతుంది. జరిగిన ఒక సంఘటన చెబుతాను వినండి! ఢిల్లీలో నివసించే బజాజ్ గారు ఎంతో జ్ఞాని. పాకిస్తాన్ ఏర్పడక పూర్వం ఆయన లాహోర్‌లో ఉండేవాడు. అతని పెద్దన్న ఓ కాంట్రాక్టరు. ఒకసారి అన్న ఇంటికి అబోటాబాద్ వెళ్ళాడు. అప్పట్లో బజాజ్ గారికి దాదాపు 21సంవత్సరాలుండి ఉంటాయి. ఆయనలో చిన్నప్పటి నుంచే భక్తిభావనలున్నాయి. ఒకరోజు అన్న బయటికి వెళ్ళాడు. అతని పిల్లలు బజాజ్‌ను థియేటర్‌కు తీసుకువెళ్ళమని అడిగారు. మొండికేశారు. అర్ధనగ్నంగా మనుషులు ఆకలితో నకనకలాడుతున్న ఫోటోలు బజాజ్ ఆ పిల్లలకు చూపించి, "చూడండి. మనం థియేటర్‌కు వెళ్ళకుండా ఆ డబ్బును ఇలా ఆకలిగొన్న వారికి ఇద్దాం. వారు ఆహారం కొనుక్కుని తింటారు. వారి ఆకలి తీర్చిన వాళ్ళం అవుతాం. వాళ్ళు మనకు ఆశీర్వాదమిస్తారు" అన్నాడు. ఈ వాదన పిల్లలకు నచ్చి సరేనని అంగీకరించారు. బజాజ్ ఐదు రూపాయలను తీసి అలాంటి వారు ఎదురైనప్పుడు ఇద్దాం అని ఒకచోట దాచాడు. మర్నాడు వాళ్ళింటి ముందుకు ఓ ముసల్మాను పఠాను వచ్చి, "ఈ ఇంటి యజమాని ఎవరు" అని అడిగాడు. "ఆయన ప్రస్తుతం ఊళ్ళో లేరు. ఆయన తమ్ముడున్నాడు" అని

నౌకరు జవాబిచ్చాడు. "తమ్ముడు గారినే పిలువు" అని నిల్చున్నాడు పఠాను. నౌకరు చెప్పగా బజాజ్‌గారు ఇంట్లోనుండి ద్వారం దగ్గరికి పఠాను దగ్గరికి వెళ్ళాడు.

"నిన్న నీవు ఐదు రూపాయలను దానం చేయాలని ఎత్తిపెట్టావు. గదా అవి ఇవ్వు" అని అడిగాడు పఠాను. ఇది విని బజాజ్ గారికి ఆశ్చర్యం కలిగింది. ఆలోచనలో అసమంజస స్థితిలో పడిపోయాడు. "నిన్న పిల్లలతో తను మాట్లాడటం ఇతడు విన్నాడేమో! లేకుంటే తను ఐదు రూపాయలు దానం నిమిత్తం తీసి పెట్టిన సంగతి ఇతనికెలా తెలిసింది?" అనుకుని పైకి మాత్రం "దానం కోసం నే నే రూపాయలూ పక్కకు పెట్టలేదు" అన్నాడు.

"కాదు. మీరు అబద్ధం చెబుతున్నారు. మీరు దానం చేస్తానని ఐదు రూపాయలు ఫలానా చోట దాచారు" నిక్కచ్చిగా అన్నాడు పఠాన్.

"మీకెలా తెలుసు" ఇక లాభం లేదనుకుని అడిగాడు బజాజ్.

పఠాన్ తన కథ చెప్పుకొచ్చాడు ఇలా – "ఎదురుగా ఉన్న మసీదులో నేను ఇమామ్‌ను. ఈ మసీదుకు కూలీనాలీ జనం ఎక్కువగా వస్తుంటారు. నమాజ్ చదువుతాను. వాళ్ళంతా పేదవారైనందున ఏ కానుకలూ ఇవ్వజాలరు. కనుక నా ఆదాయం చాలా తక్కువ. గత మూడు రోజులుగా ఆకలితో ఉంటున్నాను. తినడానికేమీ దొరకలేదు. చేతిలో డబ్బా లేదు. ఇవాళ ఉదయం దర్గాలో ఇలాహీతో ప్రార్థించాను, "ఓ ఖుదా! నేను నీ పనే చేస్తున్నాను. అయినా ఆకలితో చావబోతున్నాను" అన్నాను. అప్పుడొక మహాపురుషుడు కనిపించాడు. ఎలా వచ్చాడో, ఎక్కడినుండి వచ్చాడో గానీ మీ ఇంటి వైపు చూపించి, "ఆ ఎదురుగా ఉన్న కోఠీవారు దానం చేయడానికి ఓ ఐదురూపాయలు తీసివుంచారు. వెళ్ళి వారి నడిగి తెచ్చుకో" అని చెప్పాడు. వెంటనే నేనిక్కడికి వచ్చాను" అన్నాడు ఆ పఠాన్. బజాజ్ ఆ రూపాయలు తెచ్చి పఠాను కిచ్చాడు. బజాజ్ అన్న పిల్లలు థియేటర్‌కు వెళ్ళాలనే తమ లాలసను వదిలి ఐదు రూపాయలు దానం చేశారు. అవి దైవసన్నిధిలో స్వీకరించబడ్డాయి. పరమాత్మ ఆ పఠానుకు వీరి చిరునామా ఇచ్చి ఇక్కడి నుండి డబ్బు తీసుకోమన్నాడు. మనం త్యాగం చేసి ఇచ్చిన దానం పరమాత్మ సన్నిధిలో వెంటనే స్వీకరించబడుతుందనడానికి ఇదే

రుజువు. పరమాత్మకు స్వీకారం కాకుంటే ఆ పఠానుకు దానం డబ్బు గురించి తెలియకపోవును.

అమ్మలారా! మీరు కూడా 500 రూపాయల చీరకట్టే బదులు 150 రూపాయల చీరకట్టి మిగతా డబ్బు అవసరార్థులకు దానం చేయండి. నేను మూడవతరగతి పెట్టెలో ప్రయాణం చేసి వచ్చాను. ఫస్ట్‌క్లాసులో ప్రయాణానికి ఉంచిన నా టిక్కెట్ తాలూకు డబ్బులోనుండి థర్డ్ క్లాస్ టిక్కెట్‌కు పోగా మిగిలిన డబ్బును ఓ విధవా స్త్రీకి ఇచ్చాను. ఇదీ దానం చేసే పద్ధతి. నీ వద్ద ఇవ్వడానికి చాలా ఉంది. వెయ్యిలో నుండి వంద దానం చేస్తే అది దానం కాదు. మీ వ్యర్థ ఖర్చుల నుండి అనగా లిప్‌స్టిక్ వంటివి వాడక డబ్బు మిగల్చండి. దానం ఇవ్వండి. లోపం జరిగితే నేను బాధ్యుడను. భగవంతుడు నాకు అన్నీ ఇచ్చాడు. నేను ఇతరులకిస్తుంటాను. థియేటరుకు వెళ్ళక ఆ పిల్లలు దానం చేసినప్పుడు అవి భగవంతునికి అర్పితమయినట్లు, భగవంతుడు ఆ పేద పఠానుకు చెప్పినట్లు విన్నాం. అనగా పరమాత్మకు ఆ దానం ఇష్టమైంది. దానం చేస్తే మనసు నిర్మలం అవుతుంది. ప్రేమ చేయటం వలన, పరోపకారం వలన మనసు నిర్మలం అవుతుంది. అప్పుడు సున్న్ మండలమును చూస్తావు. దయ, ప్రేమభావాలు లేకుంటే రెండేసి గంటలపాటు చెవులలో వేళ్ళు దూర్చి సాధన చేసినా వృధాయే.

పుత్ర కళత్ర జల ఘుట్ కావూఁ ।
సున్న్ మండల్ ధున్ అజబ సునావూఁ ॥

అజబ్ ధున్‌ను మనసు నిర్మలమైనప్పుడే వినగలుగుతావు. నామమాత్రపు దీక్ష ఎక్కడినుండి తీసుకున్నా ఏం లాభం?

దయా రాఖి ధర్మ కో పాలో జగ సే రహో ఉదాసీ ।
సత్‌నామ తాహీ కో మిలి హై, కహేఁ కబీర్ అవినాశీ ॥

ఈ గుణాలు అలవడకుంటే అంతరంలో మనసు నిలవదు. చిన్న పిల్లలలో దయాభావం ఉత్పన్నం చేయండి. దయాభావం బ్రహ్మాండంలోకి పోతుంది. విచిత్ర సంఘటనలు జరిగిపోతాయి. ప్రకృతికి అనగా ఈశ్వరునికి నీ భావాలు తెలుసు. ఐదు రూపాయలను దానం నిమిత్తం దాచిన విషయం

తెలియటం నిజమే అయితే సమస్త భావాలు ఎలాంటివైనా తెలుస్తాయి. నామం కోసం ప్రార్థన చేయమంటారు స్వామీజీ. గురువు అర్థం చేసుకున్నప్పుడు నామదీక్ష ఇస్తాడు. సున్న్ మండలంలోకి వెళ్ళడానికి ముందు ఏవి ఆవశ్యకములో అవి చెప్పాను. ప్రేమ, దయ, దానం, త్యాగం చేయటం నేర్చుకో. పతి ప్రేమ కోసం త్యాగం చేసిన ఒక స్త్రీకి సిద్ధి శక్తులు లభించాయని బాబా ఫరీద్ కథ వలన తెలుస్తోంది.

బాబా ఫరీద్ పన్నెండేళ్ళు అడవిలో తపస్సు చేశాడు. ఒకరోజు ఒక పక్షిని తీక్ష్ణ దృష్టితో చూసి " ఓ పక్షీ! చచ్చిపో" అన్నాడు. అది వెంటనే చనిపోయింది. "పక్షీ! లేచి ఎగిరిపో!" అన్నాడు. అది లేచి ఎగిరిపోయింది. తన తపస్సు పూర్తయిందనుకుని బాబా ఫరీద్ ఊళ్ళోకి బయల్దేరి ఓ గృహం వాకిట్లో ఆగాడు. "భిక్షాందేహి" అని అరిచాడు. ఆ ఇంటి ఇల్లాలు ఇంట్లో భర్తకు సేవ చేస్తోంది. పతిసేవే ముఖ్యంగా భావించిన ఆమె పని ముగించి బయటికి భిక్ష తెచ్చింది. తనను చాలాసేపు బయట నిలబెట్టి, నిరీక్షించేలా చేసిన ఆ గృహిణిపై కోపం వచ్చింది. ఆమె వైపు కోపంగా చూశాడు. "మహాత్మా! మీ చూపు సోకగానే కిందపడి మృతి చెందడానికి నేను పక్షిని కాను, ముందు భిక్ష స్వీకరించండి" అందామె చిరునవ్వుతో.

ఆశ్చర్యపోవటం బాబా ఫరీద్ వంతైంది.

"అమ్మా! ఈ శక్తి నీకెలా వచ్చింది" అని అడిగాడు.

"పతి సేవ వలన" అంది ఆ స్త్రీ.

స్త్రీ తపముకూ, సేవకూ మరో ఉదాహరణ చెబుతాను. నేను బస్రా బగ్దాద్ లో ఉండే రోజుల్లో నా తమ్ముడు రాయ్ సురేంద్రనాథ్ భార్య లాజవంతి మాకు పాలు కలిపి తెచ్చి ఇచ్చేది. ఓరోజు ఆమె ఏదో పనిలో నిమగ్నమైనందున పాలు తేవడానికి ఆలస్యం జరిగింది. ఆమె పాలు తెచ్చే సరికి నేను, పండిత్ పురుషోత్తమదాస్, మా మరో సహచరుడు ముగ్గురం నిద్రలోకి జారుకున్నాం. హిందూ సంప్రదాయాన్ని అనుసరించి తమ్ముని భార్య బావగారితో మాట్లాడదు. కనుక ఆమె పాలుపట్టుకుని వచ్చి అట్లాగే నిల్చుంది. "ఏక్షణాన్నైనా వీళ్ళు నిద్రలేవొచ్చు. లేవగానే పాలందించాలి" అన్నట్లు మౌనంగా నిలబడి ఎదురుచూస్తోంది. అకస్మాత్తుగా అర్ధరాత్రి

పండిత్ పురుషోత్తమదాసుకు మెలకువ వచ్చింది. కళ్ళు విప్పే సరికి ఎవరో నిల్చుని ఉండటం కనిపించింది. దొంగ దొంగ అని అరవసాగాడు. వచ్చింది దొంగ కాదు తనేనని చెప్పడం కోసం లాజవంతి చిన్నగా దగ్గింది. ఇంతలో మిగతా ఇద్దరమూ లేచి, కొంచెం స్థిమిత పడి పరిశీలనగా ఆమె వైపు చూశాం. చేతిలో పాలున్నాయి. నిలబడి ఉంది. ఎప్పటినుండి అలా నిరీక్షిస్తూ నిల్చుందో తెలియదు. తపస్సు చేస్తున్నట్లు నిష్ఠగా నిల్చున్న ఆమె దీక్ష చూసి, కర్తవ్యపాలన చూసి నా హృదయం, వాక్కు గద్గదమయింది. ఆ క్షణంలో అనాలోచితంగా నానోటికి వచ్చిన వాక్కులు పలికాను. దీవించాను. అది నిజమైపోయింది. అది వివరంగా చెబుతున్నాను వినండి. నా తమ్ముడు రాయ్ సురేంద్రనాథ్ జన్మకుండలిని అనుసరించి అతనికి సంతానయోగం లేదు. అనాటి ఆమె త్యాగం, తపస్సు నాపై ప్రభావం వేసింది. "బిడ్డా! నీకు చాలా సంతానం కలుగుతుంది." అన్నాను. నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు పుట్టారు. నీ మనసు నిర్మలం అయినప్పుడు సున్న్ మండలంలోకి సురత్ వెళ్తుంది. ఇది నీ త్యాగానికి పరిణామం.

గగన తఖ్తపర్ జాయ్ బిఠావూఁ । తీన్ లోక్ కా రాజ్ దిలావుఁ ॥

మూడు లోకాల రాజ్యం అంటే ఏమిటి? ఏది? మనిషి తన మనసును నిర్మలం చేసి సున్న్ లోకి వెళ్ళినప్పుడు మనసు సంకల్పాలను మార్చగలుగుతాడు. ఎలా కావాలంటే అలా మనసును నడుపుతాడు. ఇదే మూడు లోకాల రాజ్యం. రాజ్యం అంటే పాలించటం, శాసనం చేయటం, అధికారం కలిగి ఉండటం. అనగా అభ్యాసి మనసు అదుపులోకి వస్తుంది. దానిపై అతనికి అధికారం వస్తుందన్నమాట.

తిర్‌బేనీ తీరథ్ పరసావూఁ । మన్ మాథో సే ఖూంట్ ఛుడావూఁ ॥

సున్న్ సమాధి కలిగితే మనసు వ్యర్థ విచారాలలో నుండి బయటపడుతుంది. ఇక అది ఎవరి చెడునూ కోరదు.

కాల చక్రసే సురత్ బచావూఁ । కర్మ కాట్ నిజ ఘర్ పహుఁచావూఁ ॥

ఈ స్థితిలోకి వచ్చిన సురత్‌కు తన రూపంలో స్థితమయ్యే, తన రూపంలో నిలబడే అవకాశం దొరుకుతుంది. కాల చక్రం నుండి అది బయటపడుతుంది.

మహా సున్న్ అవుర్ భఁవర్ గుఫా సే । సత్ పురుష్ దీదార్ కరావూఁ ॥

సత్పురుషుని సాక్షాత్కారం అంటే ఏమిటి? కనిపించిన సమస్త రంగులు, రూపాలు మాయ అనే జ్ఞానం కలిగి ప్రకాశ, శబ్దముల అభ్యాసం చేయటం. నేనదే చేస్తాను. ప్రాతఃకాలంలో నా ముఖంపై గొప్ప పరివర్తన కలుగుతుంది. ఎందుకంటే ఆ సమయంలో నా సురత్ శబ్ద ప్రకాశాలలో ఉంటుంది. పురుషునిలో ధనాత్మకత, స్త్రీలో ఋణాత్మకత ఉంటుంది. ఈ ఇద్దరి నుండి సృష్టి రచన జరుగుతుంది. కనుక శబ్ద ప్రకాశాల లోకమును సత్ పురుషుడంటారు. సృష్టించే శక్తి కలిగినవారు పురుషులు. ఈ సత్ పురుషుని కిరణాలనుండే లోకాలు, లోకాంతరాలు ఏర్పడతాయి. అందుకే ప్రకాశశబ్దములను సత్పురుషుడున్నారు. సత్ లోకంలో భిన్నవిభిన్న సాధకులకు తమతమ గురువుల దర్శనం లభిస్తుంది. ఆ స్వరూపం సత్పురుషుడు కాదు. ఎందుకంటే కబీర్ శిష్యులకు అక్కడ కబీర్ కనిపించాడు. ఇతర శిష్యులకు వారి వారి గురువులు సాక్షాత్కరించారు. నా శిష్యులకు నేను కనిపిస్తాను. ఈ సంశయం పోనంతవరకు జనన మరణాలనుండి విముక్తి లేదు.

దీన్ దుర్‌బీన్ పురుష్ ఏక్ ఐసీ । అలఖ అగమ కే బాహర్ సమావూ ॥

సురత్ ప్రకాశంలోకి చేరి శబ్దమును విన్నప్పుడు మనను మనం మరిచి పోయే స్థితి వస్తుంది.

***